ANDHRA BHOOMI Phone: Editorial — 74003
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఉదయం * * Regd. A-300

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు

బ్యాలయిలో 249 కి.మీ. వరకు కి.మీ. 13	1-00
కాంట్రాక్టు 250 కి.మీ. 12 నెలలకు ...	1-20
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు కి.మీ. ...	2-40
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు కి.మీ. ...	1-80

వివరాలకు
అడ్వర్‌టయిజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

ఆఖరివేలం అమ్మకం

గోపాలపాల సైడియం వద్ద హనుమాన్ మందిరం సమీపంలో సిమెంటు రోడ్డుమీద వున్నాయి. కొన్ని గోడలతోను వున్న ఒక ప్లాటు 15-5-1966 ఉదయం 10 గంటలకు ఆఖరు పాటగా వేలంవేయబడును. బైలాన్సు 135 చ. గ. రిజిస్ట్రేషన్ సమయంలో స్వాధీనం చేయబడును. ఈ పాటు రు. 4500/-కు శ్రీ మహమ్మద్ అబ్దుల్ కరీం, (తండ్రి హాజీ మహమ్మద్ యాకూబ్) అతనిచేత పూరి

కమర్ అండ్ కో
అక్షనీర్స్, 23-2-540 హరిబౌలి
హైదరాబాద్

(BAP)

సంపుటి 6 : సంచిక 219 * సికిందరాబాద్ 14-5-1966 శనివారం * 4 పేజీలు: 8 పైసలు

స్వయంపోషకస్థితికి చేరడానికివీలుగా విదేశాలనుండిసహాయం

వాషింగ్టన్ చర్చలపై ప్లానింగ్ మంత్రిలోక్ మెహతా ఆశాభావం

అగ్ని ప్రమాదాల నిరోధానికి శాశ్వత చర్యలు

కె. యల్. రావు సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మే 13

విజయవాడలో ఇటీవల సంభవించినటు వంటి అగ్ని ప్రమాదాలు పునరావృతం జరుగకుండా చేయడానికి అగ్నిశామకాలుండా ఉంటే వైర్ ప్రూఫ్ గడ్డిని ఉత్పత్తిచేయాలని కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. యల్. రావు నేడు సూచించారు.

ఢిల్లీనుండి రాగానే ఇక్కడ లేపాక్షి విమానాశ్రయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో అనేక చోట్ల అగ్ని ప్రమాదాలు సంభవిస్తూ ఉండటం చాలా ఆందోళనకరంగా ఉందని కేంద్రమంత్రి అన్నారు. విజయవాడలో టి ఎల్లబడాలలో అగ్నిమాపక సిబ్బంది పని హెచ్చించాలని శాశ్వత ప్రాతిపదికపై నిటి సరఫరా ఏర్పాట్లుచేయాలని డాక్టర్ కె. ఎల్. రావు అన్నారు.

ఇటీవల తాను డెహ్రాడూన్ వెళ్ళినప్పుడు అక్కడ వైర్ ప్రూఫ్ గడ్డిని కొనుగోలు చేయడం చూశానని దక్షిణ దేశంలోని ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ వి. రామకృష్ణకు ఈ గడ్డి ఉత్పత్తి పూర్తిగా కోలాలని సూచించానని డాక్టర్ రావు అన్నారు. శ్రీ వి. రామకృష్ణ అప్పుడు విమానాశ్రయం వద్దనే ఉన్నారు.

నాలుగవ ప్రణాళికావసరాలను ప్రపంచ బ్యాంకు, అమెరికాలు గుర్తించినట్టు వివరణ

న్యూఢిల్లీ, మే 13 (పిటిఐ)

ప్రస్తుత ఉత్పాదకశక్తి సంపూర్ణ వినియోగానికి, పెంపుదలకు మన దేశానికివచ్చే ఐదేళ్ళలో ఇదివరకంటే ఎక్కువసహాయం అందజేయడం అవసరమని ప్రపంచ బ్యాంకు, అమెరికా ప్రభుత్వం గుర్తించాయని శ్రీ అశోక్ మెహతా నేడు పార్లమెంటులో ప్రకటించారు.

నాలుగవ పంచవర్ష ప్రణాళిక అవసరాలకోసం కావలసిన సహాయంపై వాషింగ్టన్, అట్లాంటాలలో జరిపిన చర్చల అనంతరం తనకుతెలిసిన విశ్వసనీయ సమాచారాన్ని ఆయన వివరిస్తూ పూర్తి ఆత్మనిర్భరతను స్వాధీనం పెంచుకోవటం వ్యయం సమస్యలతో సతమతమవుతోందని గమనించి సాధించడానికి అనువైన ప్రతిపాదనను చర్చలు కొల్పించాయని అశోక్ మెహతా అన్నారు.

భారత సహాయం నిర్మాణ ప్రపంచ బ్యాంకుకుండే ప్రణాళికా-ప్రణాళికేతర సహాయం హెచ్చించాలని కోరగా పాక్షికరణ ఆశావహం అన్న సమాధానం లభించినట్టు శ్రీ మెహతా తెలిపారు.

ఇండియాకు కచ్చితంగా ఎంత సహాయం కావలసిందీ నాలుగవ ప్రణాళిక పరిమాణంపై ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు.

నాలుగవ ప్రణాళిక చిత్తుముసాయిదాను కాస్త కొద్ది సూచనలతో జాతీయాభివృద్ధి మండలికి సమర్పించగలమని ఆయన అన్నారు.

అనంతరం ప్రణాళిక పరిశీలనకై సహాయకబృందం ప్రతినిధిగా ప్రపంచ బ్యాంకును ఆహ్వానించగలమని వచ్చే ఆదివారంలోపల పరిశీలన పూర్తికావచ్చునని ఆయన అన్నారు.

శ్రీ అశోక్ మెహతా లిఖితప్రకటనను చదివారు.

లోక్‌సభ ఎంతో ఆతురతతో ఎదురు చూస్తున్న ప్లానింగుమంత్రి ప్రకటనకు ముందు సభలో కొంతసేపు కాంగ్రెస్ సభ్యులు కమ్యూనిస్టుసభ్యుల మధ్య వాగ్వివాదం చెలరేగింది. విదేశసంస్థ అనుమతితో గుర్తించిన ప్రకటనను తాము వినదలచుకోలేదని కమ్యూనిస్టు సభ్యులు సభనుండి వాకౌట్ కూడా చేశారు.

కార్యక్రమాన్ని ఆటంకపరుస్తున్నారని సభనుండి వెళ్ళిపోవాలని స్పీకర్ శ్రీ ఎస్. ఎం. బెనర్జీని మందలించిడం మాత్రం కేకలు, అరుపులమధ్య వినిపించింది.

అవసరమైన ప్రణాళికేతర నిధులకంటే హెచ్చుగానే ప్రాజెక్టులకు సహాయం చేయాలని ప్రపంచ బ్యాంకు సహాయిక దేశాలను కోరగలదని శ్రీ మెహతా చేసిన ప్రకటనలో ఉంది.

ప్రపంచ బ్యాంకు, దానికి అనుబంధంగాగల ప్రపంచ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టులకు సహాయాలందజేయడాన్ని కొనసాగించడంతోపాటు ప్రణాళికేతర నిధులు సమకూర్చడంలో కూడా ప్రత్యేకంగా తోడ్పడగలవని ఆయన అన్నారు.

శ్రీ అశోక్ మెహతా రాజ్యసభలో కూడా ఇదే విధమైన ప్రకటన చేశారు.

నిర్దిష్టమైన పథకాలకు ముడిపెట్టని ప్రాజెక్టేతరరుణాలు ఎక్కువమొత్తంలో అందచేయాలని, ఆర్థిక వ్యవస్థలో చిక్కులు రాకుండా అవసరమైన దిగుమతులు చేయగోపడానికి యీ విధమైన రుణాలు ఎంతగానో ఉపయోగించగలవని చర్చలలో స్పష్టం చేసినట్టు శ్రీ అశోక్ మెహతా చెప్పారు

గత సెప్టెంబరులో అమెరికా ఆర్థిక సహాయం నిలిపివేయడానికి ముందుగా ప్రతిపాదించిన కొన్ని ప్రాజెక్టులకు కూడా ఇప్పుడు సహాయం చేయడానికి అమెరికా అంగీకరించినదని ఆయన చెప్పారు.

అమెరికా అధ్యక్షులు జాన్సన్‌తోను, ప్రపంచ బ్యాంక్ అధికారులతోను స్నేహపూర్వక వాతావరణంలో చర్చలు జరిగాయని ఆయన చెప్పారు.

ప్రెసిడెంట్ జాన్సన్ మరతులేమీ పెట్టలేదని, భారత దేశం వనరులను సాధ్యమైనంతవరకు స్వయంగా సమకూర్చుకోవాలని ఆర్థిక సహాయాన్ని దేశ ఆర్థిక పురోభివృద్ధికి వినియోగించుకోవాలని మాత్రమే జాన్సన్ అభిప్రాయపడ్డారని శ్రీ మెహతా చెప్పారు.



ఎస్. సి. సి రైల్వే రెక్టరీ జనరల్ మేజర్ జనరల్ వీరేంద్రసింగ్‌కు అతర అధికారులు విడ్కోలు ఇచ్చిన దృశ్యం
నూతన రైల్వే రెక్టర్ జనరల్ మేజర్ జనరల్ దివాన్ ప్రేమ్‌చంద్ ఆయనకు ఎడమ ప్రక్కన అసీనులై ఉన్నారు

సోషలిస్టు విధానాలను అమలుపరచడం లేదని సంజీవరెడ్డి విమర్శ

కరీంనగర్‌లో యువజన కాంగ్రెస్ మహాసభలకు ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి ప్రత్యేక విలేకరి)
కరీంనగర్, మే 18

ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి యువజనులు ఎక్కువగా కృషి చేయాలని, ఆ విధంగా ప్రజలలో చైతన్యం వచ్చినప్పుడే కాంగ్రెస్ తన విధానాలను కార్యక్రమాలను తూచ తప్పకుండా అమలు జరిపేటట్టు ప్రజలు పత్తిడి తీసుకువస్తారని కేంద్ర రవాణా మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ అన్నారు

తెలంగాణా ప్రాంతీయ యువజన కాంగ్రెస్ మహాసభలకు శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు దేశంలో ధనికులు ఇంకా ధనికులుగాను, పేదలు ఇంకా నిరుపేదలుగాను ఐపోతున్నారని, ధనికులకే అధికారం చేజిక్కుతున్నదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు అటువంటివ్యక్తులు దేశ భవిష్యత్తుతోను ప్రజల జీవితాలతోను చలగాటమాడే ప్రమాదంఉన్నదని వారు చివరకు దేశ స్వాతంత్ర్యానికే ముప్పుతెచ్చిపెట్టగలరని శ్రీ సంజీవరెడ్డి హెచ్చరించారు.

ప్రజలలో ఆపమానత్వాలను తొలగిస్తామని కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించినప్పటికీ సోషలిస్టు ఆలక్ష్యసాధనకు ఉద్దేశించిన పథకాలను పరిశ్రమలను అమలు పరచలేదని, ఉదాహరణకు గ్రామ పంచాయతీలపై పన్నులభారం అధికతరంకావడంతో వారు విరుచుపడలై పోతున్నారని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

పట్టణాలలో పెద్ద పెద్ద భవంతులు గల పేద వారిని వదలివేసి, గ్రామాలలో భూ కమతాల పరిమితులు నిర్ణయించారని ఫలితంగా లబ్ధదారులు కోటీశ్వరులౌతున్నారని శ్రీ రెడ్డి అన్నారు. రైతులు ప్రభుత్వానికి పన్నులు విధిస్తున్నప్పటికీ వారిలో ఏ కొద్దిమంది మాత్రమో పన్నులు చెల్లిస్తున్నారని మిగిలినవారు పన్ను ఎగవేస్తున్నారని ఆయన అన్నారు.

ఈ సమస్యలను యువజనులు శ్రద్ధగా పట్టించుకోవాలని, ప్రజలను కాంగ్రెస్ విధానాలు సరిదిద్దగలవారుగా రూపొందించాలని శ్రీ సంజీవరెడ్డి యువ కాంగ్రెస్ కార్యకర్తలకు ఉద్బోధించారు.

దేశంలో పటిష్ఠమైన ప్రతిపక్షంలేక పోవడంవల్ల యువజనులపై యీ బాధ్యత మరీ మరీ ఎక్కువగా ఉన్నదని మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు చెప్పారు కాంగ్రెస్ పైవాగ్దానాలు సరిదిద్దడానికి పూనుకోవాలని కాంగ్రెస్ సంస్థ ఇంతకు పూర్వం ఆమోదించిన నిర్మాణాల సమూహాలనే యీ మహాసభ ఆమోదించరాదని మారిన దృక్పథాలతో అభ్యుదయకరమైన తీర్మానాలు చేయాలని శ్రీ సంజీవరెడ్డి హితవు చెప్పారు

మహాసభలకు అధ్యక్షత వహించిన శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ, యువజనులు ప్రజల సమస్యలను తెలుసుకోవటానికి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. కొంత కాలంపాటు "సోషలిజం" వివాదాన్ని మరచిపోయి ప్రజల తక్షణ సమస్యలను సమర్థవంతంగా, నిర్మాణాత్మకమైన పద్ధతిలో పరిష్కరించడానికి యువజనులు

(మిగతా 8వ పేజీలో)

జనరల్ చౌదరి నగరానికి రాక

హైదరాబాద్ మే 18 (పిటిఐ)

సాయుధ దళాల ప్రధానాధికారి జనరల్ జె.ఎన్. చౌదరి వైమానిక దళానికి సంబంధించిన ప్రత్యేక విమానంలో ఢిల్లీనుండి నేటి మధ్యాహ్నం ఇక్కడకు వచ్చారు.

బేగంపేట విమానాశ్రయంలో జనరల్ చౌదరికి స్వాగతం చెప్పినవారిలో ఇ ఎం ఇ డైరెక్టర్ మేజర్ జనరల్ ఎస్. పి వోహ్రా ఆంధ్ర సబ్ ఏరియా కమాండర్ బ్రిగేడియర్ జి ఎం పాండే నికిందరాబాద్ సైనిక శిక్షణ కేంద్రం కమాండెంట్ ఎయిర్ కమొడోర్ ఎస్ ఎస్. పండిత్ ఉన్నారు

త్వరలో పదవి విరమణ చేయబోతున్న జనరల్ చౌదరికి ఇ. ఎం. ఇ సెంటర్ తరఫున రేపు బొల్లారంలో విడ్కోలు ఉత్సవం ఏర్పాటు అవుతోంది.

ఇ ఎం ఇ సెంటర్ కాలూకు జాతీయ రక్షణ కమిషనర్ అధికారులు నేటి సాయంత్రం జనరల్ చౌదరి గౌరవార్థం విడ్కోలు సమావేశం ఏర్పాటు చేసారు.

ఇళ్లు కాలిపోయిన సంఘటనలు ప్రమాద వశాత్తు జరిగినవే

విజయవాడ నుండి తిరిగి వచ్చిన శ్రీ రామచంద్రారెడ్డి ప్రకటన

హైదరాబాద్, మే 13 (పిటిఐ)

విజయవాడ అగ్నిప్రమాదాలకు విధ్వంసక చర్యలు కారణమని అనుమానించడం లేదని రెవిన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నేడిక్కడ చెప్పారు.

గత కొద్ది రోజులలో విజయవాడలోను ఆ పరిసరాలలోను సంభవించిన అగ్ని ప్రమాదాలలో 22 మంది మరణించారు. మరికొందరు రెండు వేలగృహాలు పూర్తిగా దగ్ధమైపోయి ఐదువేలకుటుంబాలు నిరాశ్రయస్థితిలో ఉన్నాయి.

శ్రీ రామచంద్రారెడ్డి పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎస్. కె. నంబియార్ తోలతో నిన్న విజయవాడ సందర్శించారు. నేడు ఇక్కడకు తిరిగి వచ్చిన అనంతరం, పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ ఈ అగ్ని ప్రమాదాలు అన్ని కేవలం ప్రమాదవశాత్తు సంభవించిన సంఘటనలని తాము భావిస్తున్నామని రెవిన్యూ మంత్రి శ్రీ చెప్పారు.

ఐతే ముందు జాగ్రతలోపం, పరస్పర వ్యతిరేకతలను అరికట్టలేకపోవడం ఇరుగు పొరుగు జిల్లాల నుండి నగరం నుండి ప్రత్యేక పోలీసు దళాలను తరలించి పట్టణంలో గస్తీ ఏర్పాటుచేశారని ఆయన తెలిపారు. పోలీసుడిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్, పోలీసు సూపరింటెండెంటు ప్రస్తుతం విజయవాడలో ఉన్నారని కూడా చెప్పారు.

అగ్నిప్రమాదాలవల్ల నష్టమైన ఆస్తి విలువ 16 లక్షలు ఉటుందని అంచనా వేసినట్టు మంత్రి చెప్పారు.

అగ్నిప్రమాదాలలో మృతి చెందిన వారి కుటుంబాలకు వంద రూపాయలు ఇవ్వజూపినట్టు ప్రభుత్వం ఉత్తర్వు చేసినదని ఆయన చెప్పడంతారు.

అగ్నిప్రమాద బాధితులకు సహాయ కార్యక్రమాలలో అవుపోలీ కార్యకర్తలు సంఘం, రైస్ మిల్లర్ల సంఘం కాలేజ్ మండలి రోటరీక్లబ్బు లయన్స్‌క్లబ్బు తోడ్పడుతున్నాయి అగ్నిప్రమాద బాధితులకు సహాయ కార్యక్రమాలకు గాను, ప్రధాని సహాయనిధి నుండి విరాళం లభించే అవకాశాలను తాము పరిశీలిస్తున్నామని కూడా ఆయన చెప్పారు

శ్రీ రామచంద్రారెడ్డి విజయవాడ అగ్ని ప్రమాదాలపై ముఖ్య మంత్రికి నివేదిక సమర్పిస్తారు.

బుధవారంనాడు కృష్ణలంకలో సంభవించిన అగ్నిప్రమాదంలో పదిమంది ఒక రేకులఇంట్లో నివసిస్తున్న దయనీయమైన సంఘటన మరి రెవిన్యూమంత్రి వివరించారు.

ఇళ్ళు తగులబడుతుండగా, పూరిళ్ళ మధ్యగానున్న ఒక రేకులఇంట్లో వ్యక్తులు అక్కడ మరణిస్తారని కలలోనుండి వచ్చిన అల్లిబాయితో మరి కొందరిని తమ ఇంటికి రమ్మన్నారు ఐతే కొంత సేపటికి అగ్నిజ్వాలలు రేకుల ఇంటిని కూడా చుట్టుముట్టాయి ఇంట్లోఉన్న పదిమందీ అందులో చిక్కుకుని దారుణంగా దహనమైపోయారని శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు.

పార్లమెంటరీ పార్టీ ఉపనాయకుడుగా గోపాలరెడ్డి ఎన్నిక

న్యూఢిల్లీ మే 13 (పిటిఐ)

పార్లమెంటుకు కాంగ్రెస్ పార్టీ ఉపనాయకుని పదవికి శ్రీ వెడవాడ గోపాలరెడ్డి తిరిగి ఎన్నికయ్యారు.

ఈ పదవికి ఆయన మరో సంవత్సరం కొనసాగుతారు.

ఈ పదవికి లోక్‌సభనుండి పోటీ చేయదలచిన మరి ముగ్గురు అభ్యర్థులూ తమ తమ నామినేషన్లను నేడు ఉపసంహరించుకోవడంతో ఆయన పోటీ లేకుండా ఎన్నికనట్టు పార్టీఎన్నికల ఉపసంహరణ నిర్వహకుడు శ్రీ టి సుబ్రహ్మణ్యం ప్రకటించారు.

రాజ్యసభనుండి ఉపనాయకుని ఎన్నికకు ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసారు. ప్రస్తుతం ఉపనాయకుడుగాఉన్న శ్రీ ఎస్. యం ఘోష్ కూడా ఆ ఇద్దరిలో ఉన్నారు. మరో అభ్యర్థి శ్రీ యం. సి. భాగవ.

పార్లమెంటరీ కార్యవర్గ ఎన్నికలలో పోటీకి అధ్యక్షుల జాబితాను రేపు సాయంత్రం ప్రకటిస్తారు. అప్పటికి ఉపసంహరించుకోవాలనుకున్నవారు ఉపసంహరించుకోవచ్చు.

లోక్‌సభ సభ్య ఉపనాయక పదవికి పోటీ నుండి నేడు నిరమించుకున్న అభ్యర్థులు శ్రీ పై. పి. మండల్ శ్రీమతి సుభద్రాజాయ్ శ్రీమతి రేణుకారే. లోక్‌సభ నుండి ఇద్దరు కార్యదర్శులకు ఎదురుగా అభ్యర్థులు పోటీ చేస్తున్నారు వారు శ్రీ పి ఆర్. ఎం పిళ్ళై శ్రీ జి మూర్తి మిశ్రా శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ శ్రీమతి జి.సి. పంత్ శ్రీ రఘువీర్ సింగ్, రాజ్యసభలో కార్యదర్శి పదవికి శ్రీ మురళీధర్ జాయ్ శ్రీ జె ఎన్. పరియా శ్రీ ఆర్.ఎస్. పండూరిరి. శ్రీ కె ఎస్. రామస్వామి. శ్రీ ఎస్. శ్రీరాంరెడ్డి. శ్రీ ఎం పి. శుక్లా కొత్తవారి పదవికి ఐదుగురు పోటీ చేస్తున్నారు. కార్యవర్గంలో సభ్యులుగా 11 స్థానాలకు 67 మంది పోటీచేస్తున్నారు.

ఫక్రుద్దీన్ చర్చలకు ఆటంకం ప్రాముఖ్యంలేదని కె.యల్. రావు వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ మే 18

కేంద్రమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అహమద్ కృష్ణా గోదావరి నదీజలాలపై రాష్ట్రాల ప్రతినిధులతో జరుపవలసిన చర్చలకు వస్తానని అనడం ప్రాముఖ్యం ఇవ్వవలసిన అవసరమేలేదని డాక్టర్ కె. యల్. రావు నేడిక్కడ అన్నారు.

స్వర్గీయ పోషిత్ మహమ్మద్ ఇబ్రహీం నదీజలాల వినియోగంపై అవార్డు ఇచ్చినప్పటినుండి రాష్ట్రాలు ముఖ్యంగా మహారాష్ట్ర అరంతృప్తితో ఉన్నాయని జలాలను తిరిగి తోడాయించాలని పట్టుపడుతున్నాయని ఆయన అన్నారు.

కొంతకాలం క్రితం ముఖ్యమంత్రుల సమావేశం జరిగిందిగాని అందులో అంగీకారం కుదరలేదని జలాలబంధనేకనే శ్రీ ఫక్రుద్దీన్ అహమద్ వెళ్ళేరుగా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో చర్చలు జరుపుతున్నారని డాక్టర్ రావు తెలియజేశారు.

కృష్ణా, గోదావరి, నర్మదాతదితర జలాలపంపిణీకి సంబంధించిన వివాదంతప్ప తక్కిన నదీజలాల వినియోగసంబంధమైన వివాదాలన్ని పరిష్కారమైనాయని డాక్టర్ రావు అన్నారు.

కేంద్రమంత్రిత్వశాఖ ఈ వివాదాల పరిష్కారానికి ఏమిటాలోచిస్తున్నదని ప్రశ్నించగా రేపు ఇక్కడికి మూడు రోజుల పర్యటన కార్యక్రమంపై వస్తున్న శ్రీ ఫక్రుద్దీన్ అహమద్‌ను ఈ ప్రశ్న అడిగాలని ఆయన అన్నారు

కేంద్రఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావుకు శ్రీ శైలం జాగ్రత్తపడ్డ పాత్రికేయుల పరిషత్ అధికారి శ్రీ జి. వి వరసింహారావు జాగ్రత్తపడ్డ పాత్రికేయుల ఆసోసియేషన్ ఇంజనీరు శ్రీ రంగనాథస్వామి మాజీ చీఫ్ ఇంజనీరు శ్రీ జాఫర్ అలీ ఉస్మానలహాదారు శ్రీ పి పి ఆర్ రావు ఇతర అసక్తి ఉన్నవారు విమానాశ్రయం వద్ద స్వాగతం చెప్పారు

డాక్టర్ రావు పెటచే ఇక్కడి నుండి శ్రీ శైలానికి బయల్దేరివెళ్లారు.

శ్రీశైలం కాఫర్‌డామ్‌పై ఇప్పటికీ పన్నెండు అడుగుల నీటిప్రవాహం

హైదరాబాద్, మే 18 (పిటిఐ)

శ్రీశైలం వద్ద నిర్మించిన కొత్త కాఫర్ డామ్‌పై ఇప్పటికీ పన్నెండు అడుగుల నీరు ప్రవహిస్తున్నట్టు ప్రాజెక్టు అధికారులు తెలుపుతున్నారు.

కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె యల్. రావు శ్రీశైలం ప్రాజెక్టును సందర్శించేందుకు నేడు ఇక్కడి నుండి శ్రీ శైలానికి బయల్దేరివెళ్లారు.

ఒరిస్సాలో మరో రోజు ఉండాలని ప్రధాని ఇందిర నిర్ణయం

భువనేశ్వర్ మే 18 (పిటిఐ)

ఒరిస్సాలో లోగడ అనుకున్న కార్యక్రమంకంటె మరో రోజు ఎక్కువ ఉండాలని ప్రధాని ఇందిరా గాంధీ నిర్ణయించుకున్నారు.

లోక్‌సభ నుండి కమ్యూనిస్టు సభ్యుల వాకౌట్

న్యూఢిల్లీ, మే 18 (పిటిఐ)

వాషింగ్టన్ అట్లాంటా పర్యటనపై శ్రీ అశోక్ మెహతా మరికొద్దిసేపటిలో ప్రకటన చేస్తారనగా లోక్‌సభ సమావేశం మందే కమ్యూనిస్టు సభ్యులు వాకౌట్ చేసారు.

వాషింగ్టన్‌లో శ్రీ అశోక్ మెహతా చేసినట్టు వచ్చినకొన్ని ప్రకటనలకు పార్టీపరమైన హామీలకు ముఖర్జీ అభ్యంతరం తెలిపారు.

ముఖ్యంగా "ఇండియాలో విదేశీయులు పెట్టుబడి పెట్టడానికి అవకాశం ఉన్నది" అని శ్రీ అశోక్ మెహతా చేసిన వ్యాఖ్యకు శ్రీ ముఖర్జీ అభ్యంతరం తెలిపారు.

విదేశీ పెట్టుబడికి అవకాశాలు ఉన్నదని చెప్పడంలో విదేశపెట్టుబడికి గర్భగుళ్ళ ద్వారంతెరచి" ఉన్నదని శ్రీ మెహతా అన్నట్టు వార్త వచ్చింది. అది "అసత్యం"గా ఉన్నదని శ్రీ ముఖర్జీ ఆక్షేపించారు.

అభ్యంతరమైన పదజాలం ఉపయోగించడంవల్ల ఎలా గౌరవానికి భంగంకాకూ భంగంవాటిల్లినదని ముఖర్జీ వ్యాఖ్యానించారు.

శ్రీ ముఖర్జీ వ్యాఖ్యానాలకు అభ్యంతరం తెలుపుతూ పాక్కుంటీత్యానం పై నిన్న తాము ఇచ్చిన రూలింగు దృష్ట్యా ఈ వ్యాఖ్యానాలు చేసే అవసరం లేనని స్పీకరు అన్నారు

ప్రశ్నోత్తరం ముఖర్జీ తమ వ్యాఖ్యానాల గురించి పట్టుదల చూపారు. తాము ప్రతి పని చేయకూడదని విదేశసంస్థమండి అనుమతి కావలసిన [illegible] తమ [illegible] మతి [illegible] నిస్తు సభ్యులు సభనుండి వాకౌట్ చేసారు.

వాకౌట్ చేస్తూ కొంతమంది కమ్యూనిస్టు సభ్యులు ప్రధాని పైన, శ్రీ మెహతాపైన కొన్ని వ్యాఖ్యానాలు చేసారు. వాటిని రికార్డులో ఉంచరాదని ఉత్తర్వు చేసారు. స్పీకర్ ఉత్తర్వును కొంతమంది సభ్యులు అభ్యంతరం తెలిపారు.

తమపై వాడిన పదజాలాన్ని ఉపసంహరించుకోవలసిందని ప్రొఫెసర్ ముఖర్జీని శ్రీ మెహతా కోరారు. వేసుకూడా సభ్యుడవేనని, తన వాక్కులను కూడా గౌరవించవలసి ఉన్నదని మెహతా అన్నారు.

ఏకా కార్యక్రమానికి అంతరాయం కలిగిస్తున్నందుకు శ్రీ యస్. యం. బెనర్జీ సభనుండి వెళ్ళిపోవాలని స్పీకర్ ఆజ్ఞావిడారు. శ్రీ మెహతాను కూడా సభ నుండి వెళ్ళిపోవాలని ఆదేశించాలని తాను చెప్పుతూ శ్రీ బెనర్జీ స్పీకరును కోరారు.

అయన (మెహతా) దేశాన్ని అమ్మివేస్తున్నారు.

నేను ఎన్నికైన సభ్యుడును కాగా శ్రీ మెహతా నామినేటెడ్ సభ్యుడు" అని శ్రీ బెనర్జీ అన్నారు. శ్రీ మెహతా రాజ్యసభకు ఎన్నికైనవారు.

చైనా ఆరోపణపై అమెరికా మౌనం

వాషింగ్టన్ మే 18 (ఎఫ్‌పి)

చైనాలోని యుబాన్ రాష్ట్ర ప్రాంతంలో ఒక అమెరికన్ విమానాన్ని చైనా విమానం కూల్చివేసినట్టు పెకింగ్ చేసిన ఆరోపణను ధృవపరచడానికిగాని ఖండించడానికిగాని విదేశాంగ శాఖ నిరాకరించింది.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సహాయంపై పార్లమెంట్ సభ్యులతో ఆర్థిక మంత్రి చర్చలు

న్యూఢిల్లీ, మే 18 (పి.టి.ఐ)

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు జీవన వ్యయం పెరిగినప్పుడెల్లా కరువుభత్యాన్ని పెంచడానికి బదులు జీవన వ్యయం పెరుగుదలకు సమానమైన పరిహారాన్ని మరోవిధంగా ముట్టజెప్పేటట్టు కొన్ని ప్రతిపాదనలను గురించి ఆర్థిక మంత్రి శ్రీ శచీంద్ర చౌదరి నేడు కొందరు పార్లమెంటు సభ్యులతో చర్చించారు.

నేటి చర్చలలో ఇతమిత్రంగా ఏమీ తేల్చలేదు. మే 18వ తేదీన జరిగే మరో సమావేశంలో పిల్చిన సంఘాలసమాఖ్య ప్రతినిధులు కూడా పాల్గొంటారు. అప్పుడు ఈ ప్రతిపాదనలను గురించి చర్చించి ఒక రూపం కల్పిస్తారు

1966 సంవత్సరం జనవరి 1వ తేదీ నాటికంటె ధరలు పదిశాతం పెరిగినందున్నా లోగా ప్రభుత్వం నిల్వడి ఇవ్వాలని ఆర్థిక మంత్రి ఒక ప్రతిపాదన చేసినట్టు తెలుస్తున్నది ఆహార ధాన్యాలను, ఇతర అత్యవసరం వస్తువులను సరసమైన ధరలకు సరఫరా చేయడానికిగాను సహకార దుకాణాలను ఏర్పాటు చెయ్యాలని ఆయన తమతో ప్రతిపాదనను వివరించినట్టు తెలుస్తున్నది

పార్లమెంట్ సభ్యులకు ఆర్థికమంత్రి ప్రతిపాదనలు నచ్చలేదు.

1966 జనవరి నెల తర్వాత ధరలు ఎంత పెరిగినా నిల్వడి ఇవ్వాలనిసభ్యులు సూచించినట్టు తెలుస్తున్నది. సహకార దుకాణాలుగాక ప్రభుత్వమే దుకాణాలను ఏర్పాటు చెయ్యాలనికూడా వారు సూచించారు

నేటి చర్చలలో పాల్గొన్న సభ్యులు కొందరు: శ్రీ ఎస్.ఎమ్ బెనర్జీ శ్రీ ఎ. పి. శర్మ శ్రీ భాగ్‌పాయ్, శ్రీ హోమిభాభా, శ్రీ పి.ఆర్. చక్రవర్తి.

పంచాంగం
శనివారం మే 14

శ్రీ క్రోధి నామ సంవత్సర చైత్ర మాస శుక్ల పక్షము ఉదయం గం. 8-22 నిం॥ వరకు. తదుపరి దశమి. శతభిషం మధ్యాహ్నం గం. 1-36 నిం॥ వరకు. తత్పూర్వ పూర్వా భాద్ర. వర్జ్యం రాత్రి గం. 8-34 నిం॥ మండి గం. 10-21 నిం॥ వరకు.

ఉదయము పశోత్తర ప్రయత్నము అనుకూలము. ప్రయాణములు ఉద్యోగ ప్రయత్నములు వ్యాపారపు ఒప్పందములు గృహారంభములు శుభము. బంధుమిత్రులతో మనస్పర్థలు. ఆరోగ్యము జాగ్రత్త.

మధ్యాహ్నం పోయిన సమయములు కొత్త వ్యాపారములు ప్రారంభము పనులు స్వేచ్ఛగా లేకపోవడం ప్రయత్నము అనుకూలం. గృహమందు గొడవలు కొంత గోలు చేయుటకూ అవకాశము.

వ్యాపారరంగము: ఎంగారము మామిడి మామిడిగింజలు, స్టాకులు, పేర్లు తర హెచ్చును. కొండి ప్రతి, జనవరి నాటి యథాతథముగా మండును.

ఆంధ్రభూమి

శనివారం 14, మే 66

రెండు విభిన్న దృశ్యాలు

జనరల్ ఎన్నికల సమయం సమీపిస్తున్నకొద్దీ కాంగ్రెస్ పాలకవర్గానికి (అన్ని శ్రేణులలోనూ) పరిపరి విధాల ఆలోచనలు వస్తున్నాయి. రకరకాల పథకాల గురించి శ్రద్ధ వహిస్తున్నట్టు ప్రచారంచేస్తున్నారు. కొన్ని సమస్యలను పునఃపరిశీలించడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రవచిస్తున్నారు. వీలైనన్ని వర్గాలను సంతృప్తి పరచాలని కేంద్రం తహతహ. ప్రత్యక్షంగా ఏ వర్గంతోనూ తీసుకోని, యిదివరకటి విధానాలను మొండిగా సమర్థించడం మానివేసి, కొన్ని సమస్యలు తిరగతోడి ప్రజాభీష్టాన్ని చేతనైనంత వరకూ మన్నించడానికి సంసిద్ధతను ప్రకటిస్తున్నారు.

ఆహార మండలాల పునఃపరిశీలన ఒక దృష్టాంతం. గోల్డు కంట్రోల్ నిబంధనల విషయంలో పార్లమెంటు మెజారిటీ అభీష్టం ప్రకారం సవరణ చేయడానికి అభ్యంతరం లేదనే ధోరణిలో కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ కరీంద్ర సౌదరి మాట్లాడుతున్నారు. విశాఖపట్నంలో వాగ్వివాదం ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పే విషయంలో ఆంధ్రప్రదేశ్ హక్కులను అత్యంత సానుభూతితో పరిశీలిస్తున్నట్లు శ్రీమతి ఇందిరాగాంధీ అభయమిచ్చారు.

చివరకు ఫలితాలు ఎలా ఉంటాయి, నిర్ణయాలు ప్రజాభీష్టానుసారం జరుగుతాయా లేదా అంటే ఎవరూ చెప్పలేరు. మధురమైన ఆశలు కల్పించి అన్ని వర్గాలనూ సంతృప్తిపరచడానికి ప్రయత్నించడం ఎన్నికల ముందు కాంగ్రెస్ పాలకవర్గానికి బాగా అలవాటు. చివరకు ఏమీ జరగకపోవచ్చు. శ్రవణ పేయమైన సానుభూతి చాలదా?

పంజాబీసుబాను అంగీకరించారంటే—అక్కడి పరిస్థితులు ప్రత్యేకమైనవి. దేశ రక్షణకోసం శిఖులు తమ రక్తాన్ని తర్పణంచేసి ప్రతిసారీ మహావీరులనిపించుకున్నారు. అటువంటి సాహసిక వీర్యవంతుల కోర్కెను నిరాకరించడం అసాధ్యం. అంచేత కేంద్ర ప్రభుత్వం లొంగక తప్పిందికాదు. ప్రస్తుత్తులో వర్యవస్థ [illegible] అటుంచి, సరిహద్దు రాష్ట్రమైన పంజాబ్‌లో అసంతృప్తిని ఎదుర్కోవడం [illegible] శాభవస్థాలు [illegible] తున్నాక, అశాలీ [illegible] తీర్చడమే ఎక్కువ లాభకరమని అధిష్ఠానవర్గం భావించింది.

గోల్డు కంట్రోలు చట్ట సవరణ సంసిద్ధత ఆ కోవకు చెందదు. చట్టాన్ని పునఃపరిశీలించి అవసరమైతే సవరించడానికి శ్రీ కరీంద్ర సౌదరి సుముఖంగా ఉన్నారంటే, స్వర్ణ కారులను సముదాయించడానికే కాదు; ఆ సంగతి ఆయనే చెపుతున్నారు. సంపన్న వాణిజ్య వర్గాలను పెక్కుతరహాల బ్లాక్ మార్కెట్ దారులను ఆపుటి నుండి ప్రసన్నులను చేసుకోవాలి. లేకపోతే ఎన్నికలలో కాంగ్రెస్ కు ధనిక వర్గాల సహాయం ఎక్కడి నుండి వస్తుంది?

కాంగ్రెస్ నాయకుల దృష్టి ఎన్నికలపై పుంజీభవించి కేంద్రంలో ఉన్న ఆయా రాష్ట్రనాయకుల స్వరాష్ట్ర పర్యటనలు ఎక్కువై నాయి. కేంద్ర కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం ఎన్నికలకూ, కేంద్ర కాంగ్రెస్ ఎన్నికల బోర్డులో భాగస్వామ్యాల భర్తీ ఎన్నికలకూ ప్రచండమైన పోటీముఖ్యం వచ్చింది. వాటిలో చోటుకోసం పెక్కు నాయకులు అహోరాత్రాలు కృషిచేస్తున్నారు.

సరిగ్గా యిదే సమయంలో దేశాన్ని ఎన్నో క్లిష్ట సమస్యలు ఎదుర్కొంటున్నాయి. పాకిస్తాన్ వైఖరి చూడబోతే యింకొక్కసారి సంఘర్షణకు భారీ సన్నాహాలు చేస్తున్నట్లు ప్రస్ఫుటమైన దాఖలాలు కానవస్తున్నాయి. చైనా-పాకిస్తాన్‌లు కలిసి కుట్రపన్నుతున్నాయి. ఒకసారి చైనా దండయాత్రను చవిచూశాము. అప్పుడు దేశం యావత్తూ ప్రభుత్వానికి అండగా నిలబడి ఎనలేని త్యాగం చేసింది. కిందటి సంవత్సరం పాకిస్తాన్ దండయాత్రను చవిచూశాము. జాతి యావత్తూ ప్రభుత్వానికి అండగా నిలిచింది; త్యాగం చేసింది. రక్షణ దళాలు అమోఘమైన విజయాన్ని సాధించాయి.

ఆ విజయఫలం జాతికి దక్కకుండా డిప్లొమాటిక్ రంగంలో ప్రభుత్వం వెన్నెముక లేకుండా ప్రవర్తించింది. తిరిగి యథాపూర్వ స్థితి వచ్చేసింది. ఇటాళ పాలకవర్గం జాతికి యిచ్చిన కానుక లేమిటి? సామాన్యుడు బతకలేని దుర్భరమైన ధరలు, ద్రవ్యోల్బణం, ఈశాన్య ప్రాంతంలో దేశభద్రతకు ప్రమాదం, పాకిస్తాన్ హుంకరింపు—యివే! మళ్ళీ సంఘర్షణగనక వస్తే జాతికి పాలకవర్గం చెప్పే సంజాయిషీ ఏమిటి?

ఇన్ని సమస్యలు బుసలు కొడుతూంటే, వాటన్నింటికన్నా పార్టీ ఎన్నికలలో పదవీతృష్ణా, జనరల్ ఎన్నికలలో విజయం కోసం పథకాలూ ముఖ్యమైనవని పాలకులు భావిస్తున్నారు. దేశాన్ని వాళ్ళు ఎటువైపు నడిపిస్తున్నట్లు?

వైద్యవిద్వాన్ పరీక్షలు వాయిదా

విజయవాడ, మే 13

ఈనెలలో జరుగవలసిన వైద్య విద్వాన్ పరీక్షలకు సంబంధించిన ఉత్తరాలు మొదలైనవి నిశాలంలో అందని కారణాన పరీక్షలను వాయిదా వేసినట్టు ఆంధ్ర ఆయుర్వేద పరిషత్తు పరీక్షా కార్యదర్శి డా॥ కంభంమెట్టు విష్ణువర్ధనరావు ఒక ప్రకటన చేశారు. పరీక్షలు జరిగే తేదీలను తర్వాత ప్రకటించడమవుతుందని ఆయన తెలిపారు.

అగ్నిప్రమాదాలలో మృతులసంఖ్య 27 కు పెరుగుదల

విజయవాడ, మే 13 (పిటిఐ)

దడిన మూడు రోజులలో రాష్ట్రంలోని మూడు జిల్లాలలో సంభవించిన అగ్నిప్రమాదాల ఫలితంగా శనివారం 27 మంది అయినా మృతిచెందినట్టు తేలిందని ఇప్పటికి పైగా నివేదికలు వుటారని తెలుస్తున్నది.

ప్రమాదాలలో మృతిచెందిన వారి సంఖ్యకూడ ఉన్నది ఒక్క విజయవాడలోనే గత రెండు రోజులలో సంభవించిన అగ్నిప్రమాదాల ఫలితంగా 22 మంది మృతిచెందారు గుడివాడలోనూ 2 వేల ఇళ్లు దగ్ధమైనవి గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలో సంభవించిన అగ్నిప్రమాదాలలో 16పిల్ల మూగజీవాలు, వృద్ధులతోసహా ఐదుగురు మృతిచెందినట్టు నిన్న ఇక్కడికి తెలియవచ్చింది.

అగ్నిప్రమాదాలకారణాలను పరిశీలించడానికి రాష్ట్ర రెవెన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి పోలీసుఇన్‌స్పెక్టర్ జనరల్‌తో నిన్న ఇక్కడికి వచ్చారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ అగ్నిప్రమాదాలలో కలిసిన ఆస్తినష్టం గురించి అంచనా వేయడమ జరుగుచున్నదన్నారు అగ్నిప్రమాదబాధితులకు ముఖ్యంగా ఇళ్లు కోల్పోయినవారికి నగదు రూపంలో సహాయం చేయడానికి ఏర్పాటు జరుగుచున్నాయన్నారు

ఇవాళ పెరుగుదలనుబట్టి పట్టణంలోని పోలీసు బలగాల సంఖ్యను పెంచాలన్న ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్టు ఆయన వెల్లడించారు. ఇప్పుడు ఉన్న అగ్నిమాపక దళాలను పటిష్ఠం చేసే విషయాన్నికూడ పరిశీలించడం జరుగుతుందని రెవెన్యూమంత్రి తెలియచేశారు

అంతకుముందు అగ్నిప్రమాదాలు సంభవించిన ప్రాంతాలలో పర్యటించి బాధితులకు ప్రభుత్వం అన్నివిధాల తోడ్పడగలదని అక్కడి వారికి హామీ ఇచ్చారు.

ప్రాథమిక పాఠశాలలను పంచాయతీ సమితుల అధీనం నుండి తొలగించాలి

త్రైపాక్షిక సంఘాలకు అప్పగించాలని విద్యామంత్రికి ఉపాధ్యాయ సంఘం విజ్ఞప్తి

శ్రీకాకుళం, మే 18

ప్రాథమిక పాఠశాలలను ఒలా పరివర్తనం పంచాయతీ సమితుల అధీనంనుండి తొలగించి చట్ట రీత్యా ఏర్పాటు చేసిన త్రైపాక్షిక సంఘానికి అప్పగించాలని శ్రీకాకుళం జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘం రాష్ట్ర విద్యా మంత్రి శ్రీ బలరామిరెడ్డికి విజ్ఞప్తి చేసినది

విద్యా మంత్రి శ్రీ బలరామిరెడ్డి ఇటీవల ఇక్కడికి వచ్చినప్పుడు జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఆయనకు సమర్పించిన మెమోరాండంలో పై విధంగా విజ్ఞప్తి చేశారు

ఏర్పాటుచేసిన యీ జిల్లాలో పేటలు తీవ్రంగా దెబ్బతిన్న గనుక అహారధాన్యాలకొరత నివారణకు బట్టి కమ్యూనిస్టు స్టోర్సుద్వారా ఆహార వస్తువులు సప్లయిచేయాలని ఈ లోగా సెపల్ పర్యటక్రాలా గ్రామాలలోని ఉపాధ్యాయులతోసహా అందరికి వసతిగల ఆహారధాన్యాల సరఫరాకు ఏర్పాటు చేయాలని ఈ మెమోరాండంలో కోరారు. అన్ని గ్రేడులలోని ఉపాధ్యాయులు కనీసం గ్రేడు అమలుచేయాలని ముఖ్యంగా మరియు పంచాయితీ సంస్థల ఉద్యోగస్థులకు పెన్షనుపథకం అమలు జేయాలని ఉపాధ్యాయ విద్యార్థులు నిష్పత్తి 1:20గానిర్ణయించాలని. రిటైరైన అందరి ఉపాధ్యాయులకు పెంచవే పెన్షన్ మంజూరుచేయాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లాపరిషత్సమితిలో ఎయిడెడ్ సమితి పాఠశాలలు గవర్నమెంటు హైస్కూళ్ళకు, సిరంసేట సమితిలో ఎయిడెడ్ సమితి గవర్నమెంటు పాఠశాలలు రెండు సమితులలో యిన్స్పెక్టింగు అధికారుల ఎజన్సీ ఎలా వెన్ను పనిత్వరం మ ఊరుచేయాలని ఉపాధ్యాయ నియోజకవర్గాలను రద్దుచేయరాదని 1200 పని గంటలు, 220 బడి దినాలుపనిచేయాలని 1000 పని గంటలు 200 బడి దినాలుగా నిర్ణయించాలని పాఠ్యపుస్తకాలు ప్రతి సంవత్సరం వసూలు అందించాలని పేద పిల్లలకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఉచిత మధ్యాహ్న భోజనం సరఫరా చేయాలని ఏజన్సీప్రాంతాలలో పాఠశాలల భవనాలు ఉపాధ్యాయులు నివసించేందుకు నివాసగృహములు గవర్నమెంటు హాస్టళ్ళు నిర్మించాలని మూడవ తరగతినుండి ఇంగ్లీషులోనే పరీక్షలు రద్దుచేయాలని 1964 సంవత్సరం నుండి పంచాయతీ ఎన్నికలలో పనిచేసినవారికి లీవు రిజర్వేషన్ చేయాలని ఆ ఎన్నికలలోనే పనిచేసిన సిబ్బందికి పాతపట్టుం పాలకొండ సమితుల ఉపాధ్యాయులకు టి.ఎ. యిచ్చాలని 1966-67వ సంవత్సరంలో సెకండరీ పాఠశాలలు సీనియర్ ఎలిమెంటరీ పాఠశాలలు సీనియర్ బేసిక్ పాఠశాలల్లో వున్న మూడవ ఫారము 8వ తరగతి 8వ గ్రేడులు రద్దు చేసే పక్షంలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులెవ్వరూ నిరుద్యోగానికి గురికాకుండా చూడాలని ప్రతిపాదన మొదటి ఆదికి ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు జీతం అందించాలని ఉపాధ్యాయులందరిని ప్రావిడెంటుఫండు తీసుకోవాలనగా చేర్చాలని వి.యఫ్. ఎకౌంట్లు స్త్రీ పురుషులు ప్రతి సంవత్సరం తయారుచేసి ఉపాధ్యాయులకు చూపాలని ఈ మెమోరాండంలో విజ్ఞప్తి చేశారు.

మెమోరాండంలోని విషయాలను జిల్లా సంఘ కార్యదర్శి విద్యా మంత్రికి వివరించారు.

చైనా అణ్వస్త్ర పరీక్షపై కెనడా ప్రధాని వ్యాఖ్య

అణ్వస్త్రరాజ్యసమితి మే 18 (పిటిఐ)

ప్రస్తుతం అణ్వస్త్రాలు కలిగియున్న దేశాలవద్ద ఉన్న అణ్వస్త్రాల ఉపహారాన్ని అదుపులో పెట్టడం ద్వారా మాత్రమే అణ్వస్త్రవ్యాప్తి నిరోధంపై ఒప్పందం సాధ్యమవుతుందని కెనడా ప్రధాని లెస్టర్ పియర్సన్ అన్నారు.

చైనా అణ్వస్త్రపరీక్షపై వ్యాఖ్యానిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

చైనా యిప్పుడు హైడ్రోజన్ బాంబును ఉత్పత్తిచేసే స్థాయికి చేరుకుంటున్నదని భావించవలసిన ఆయన అన్నారు.

ఇతర రాజ్యాలవద్దగల అణ్వస్త్రాల ఉపహారాన్ని అదుపులో పెట్టడం ద్వారానే అణ్వస్త్రవ్యాప్తిపై నిరోధంపై జరిగే చర్చలలో చైనాకూడ పాల్గొనేట్టు చేయగలమని ఆయన అన్నారు.

రాష్ట్రీ నృత్యకళా పరిషత్ ఏర్పాటు

ఏలూరు, మే 13

ఇటీవల విజయనగరంలో జరిగిన నృత్యోత్సవాలకు హాజరైన కళాకారులు మరియు రాష్ట్ర నృత్యకళాపరిషత్తు ఏర్పాటు చేశారు.

ఈ క్రింది వారు పరిషత్తు కార్యవర్గానికి ఎన్నికైనవారు గౌరవ అధ్యక్షులు శ్రీ చింతా కృష్ణమూర్తి అధ్యక్షులు ఉపాధ్యక్షులు శ్రీ డి. వై. సంపత్‌కుమార్, శ్రీమతి సుమతి కౌశల్. కార్యదర్శి కోశాధికారి శ్రీ కోరాడ నరసింహారావు సంయుక్త కార్యదర్శులు శ్రీ డి. వెంకటరత్నం, కార్యనిర్వాహకవర్గ సభ్యులు శ్రీ జి. లక్ష్మీనృసింహశర్మ పసుమర్తి వేణుగోపాలశర్మ పేరాల [illegible] శర్మ మూటా [illegible] రావు [illegible] పేరాల [illegible] నిలపామిత [illegible] శ్రీ యు. [illegible] కె. వి. గోపాలస్వామి [illegible] బిందేశ్వరరావు, [illegible] వేదాన్నం రామవయ్య శ్రీమతి శ్రీదేవి రాజేశ్వరరావు

ఈ రెండు కమిటీలలోను అవసరమైతే మరికొంత మందిని చేర్చుటకు ఈ సమావేశం పరిషత్తు అధ్యక్ష కార్యదర్శులకు అధికారమిచ్చింది.

చాదర్‌ఘాట్ మహిళా సమాజం ఎన్నికలు

హైదరాబాద్ మే 18

చాదర్ ఘాట్ లోని మహిళా సమాజం మాతన కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికైనారు. అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీమతి ఎన్. అమ్మ శ్రీమతి పి. మధుబాలాదేవి కార్యదర్శిని శ్రీమతి యం. విమలాదేవి సహాయకార్యదర్శిని కుమారి కె. యశోద సభ్యులు:- కుమారి యన్. ప్రమిల, కుమారి సి. అరుణ, కుమారి సి. విజ్ఞాని, కుమారి కె. శ్యామల కుమారి దుర్గిణి, కుమారి ఎన్. రాజకుమారి శ్రీ టి. రేణులా దేవి శ్రీమతి యం. పుష్పసీల కుమారి పి. జయాబాయ్.

అణ్వస్త్రవ్యాప్తి నిరోధం పైజరిగే సభలకు చైనాను ఆహ్వానించాలి

అమెరికా ప్రభుత్వానికి సెనేట్ సభ్యుల విజ్ఞప్తి

వాషింగ్టన్, మే 18 (రాయిటర్)

అణ్వస్త్రాల ఉత్పత్తివ్యాప్తిని అదుపులో పెట్టడానికై ఏర్పాటుచేసే పథకాలకైనా కూడా ఆహ్వానించాలని అమెరికా సెనేట్ సభ్యుడు రాబర్ట్ కెన్నెడీ అమెరికా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

చైనా ఈనెలలో జరిపిన అణ్వస్త్ర పరీక్షదృష్ట్యా ఇటువంటి చర్యకై కొనడం ఎంతో అవసరమని రాబర్ట్ కెన్నెడీ నిన్న ఇక్కడ సెనేట్ లో ప్రసంగిస్తూ సూచించారు.

జెనీవానిరాయుధీకరణ సభకుకూడా చైనాను ఆహ్వానించాలని ఆయన సూచించారు.

సెనేట్ లో డెమోక్రాటిక్ పార్టీ నాయకుడు మైక్ మాన్స్‌ఫీల్డ్ మరో, డెమోక్రటిక్ పార్టీ సభ్యుడు జార్జ్ మెగవర్న్ వర్ధనులు రాబర్ట్ సూచనను సమర్థించారు.

చైనా అమెరికాలు ఒకరిపై మరొకరు అణ్వస్త్రాలు ప్రయోగించకుండా ఉండాలని గత సంవత్సరం చైనా చేసిన ప్రతిపాదనను అమెరికా తిరస్కరించడం పట్ల ముగ్గురు డెమోక్రటిక్ పార్టీ సభ్యులు ఆశ్చర్యం ప్రకటించారు.

ఈవిధంగా తిరస్కరించిన విషయం నిజమేనని అమెరికా విదేశాంగశాఖ నిన్న ధ్రువపరచినది.

చైనా యుద్ధనాన్ని అమెరికా కూల్చివేసిన్టు పెకింగ్ ఆరోపణ

యుద్ధానికితలపడితే 'తుడిచిపెడతా'మని హెచ్చరిక

పెకింగ్, మే 18 (రాయిటర్)

చైనా వాయవ్యోత్తర ప్రాంతంలోని యాంగ్ రాష్ట్రంలో శిక్షణ కార్యక్రమాలలో నిమగ్నమైన చైనా విమానంపై అమెరికా యుద్ధవిమానాలునిన్న కాడిబరిపి కూల్చివేసాయని పెకింగ్ తెలిపింది.

"ఇది చాలా తీవ్రమైన విషయం యుద్ధానికి కవ్వించే నిమిత్తం జాన్సన్ ప్రభుత్వం బుద్ధిపూర్వకంగా జరిపినదన్నట్టు నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది. చైనాతో యుద్ధానికి తలపడితే అమెరికాకు ఇక వెనుకకు మరలేవీలు కూడా ఉండదు. అమెరికాదురాక్రమణదారులను పూర్తిగా తుడిచివేయగలము' అనిసీపుల్స్ డెయిలీఅనుబంధపత్రిక వ్యాఖ్యానిస్తూ పేర్కొనింది

విమానం నుండి తీసుకొని ప్రయోగించి తమ విమానాన్ని అమెరికా విమానాలు కూల్చివేసినట్టు నవచైనా వార్తా సంస్థ తన ప్రకటనలో పేర్కొన్నది.

"అమెరికా సామ్రాజ్య వాదులు చైనా ప్రజల రక్తాన్ని కళ్ళ చూసినందుకు ప్రతికారం మార్చిపోవలసినదే"నని చైనా రక్షణశాఖ ప్రతినిధి ఒకరు అన్నారు.

చైనా విమానాలు ఎదురుకాడి జరపగా అమెరికా యుద్ధ విమానాలుండిడిగిలగా మరలిపోయాయని నవచైనా వార్తాసంస్థ తెలిపింది.

మిగాగ్ విమానం కూల్చివేత

సైగాన్ ఉత్తర వియత్నామ్‌లో మిగ్-17విమానాన్ని ఒకదానినిన్న కూల్చివేసినట్టు అమెరికా ప్రతినిధి ఒకరు వేడు ఇక్కడ తెలిపారు.

హనాయ్ ఆరోపణ

హాంకాంగ్:-ఉత్తర వియత్నామ్‌లోని క్విన్‌లాపట్ట కల కుష్టుజ్వాదిచికిత్సా కేంద్రంపై అమెరికా విమానాలు నిన్న బాడిబరిపాయని, బాడిలో 30 మంది రోగులు మరణించారని మరి 84 మందిగాయపడ్డారని హనాయ్ ప్రకటించింది.

దానిపై అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్‌కు విన్నాదుచేసినట్లు కూడా ఉత్తర వియత్నామ్ వార్తా సంస్థ తెలిపింది.

సమితి నిస్సహాయత

ఐక్యరాజ్యసమితి: వియత్నామ్ సమస్యలో ఐక్యరాజ్యసమితి జోక్యం లేకుండా చేయడానికి రష్యా, ఫ్రాన్స్ దేశాలు వ్యతిరేకించడం వల్ల సమితి ఈ విషయంలో ఏమీ చేయజాలదని ప్రధాని కార్యదర్శి ఉథాంట్ నిన్న ఇక్కడ తెలిపారు

సమితిజోక్యానికి బ్రిటన్ కూడా వ్యతిరేకించవచ్చు. ఈదశలో సమితిచేయగలిగినది ఏమీలేదనే పలు సభ్యదేశాలు అభిప్రాయపడుతున్నట్టు కూడా ఆయన తెలిపారు.

ప్రజోపయోగ సర్వేసుగా ఆసుపత్రుల పరిగణన

హైదరాబాద్, మే 18 (పి.టి.ఐ)

పారిశ్రామిక వివాదచట్టాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోగల ఆసుపత్రులు, డిస్పెన్సరీలలోని సేవలను ఆరు నెలలపాటు ప్రజోపయోగ సర్వీసులక్రింద అంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది ఈప్రకటనఆంధ్రప్రదేశ్ గజెట్ లో ప్రచురణ అయినతేదీ మొదలుకొనియిది అమలులోకి వస్తుంది.

పారిశ్రామిక వివాదచట్టాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని మోటారు రవాణా పరిశ్రమను 1966 జూన్ 27 నుంచి మరొక ఆరునెలలపాటు ప్రజోపయోగ సర్వీసుగాఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది.

శ్రీ మదార్ రెడ్డి హాస్టల్ వార్షికోత్సవం

మహబూబ్ నగర్, మే 18

ముదిపెన్ను గ్రామంలోని శ్రీ మదార్ రెడ్డి వసతిగృహ వార్షికోత్సవం ఆమనగల్ పంచాయతి సమితి బ్లాక్ అధ్యక్షుడు శ్రీ యల్. వెంకటరెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగింది. శ్రీ విరాట్ రెడ్డి అహ్వానితులకు స్వాగతం చెప్పారు. వసతిగృహం డిప్యూటి వార్డెన్ శ్రీ మోహన్ హన్మంత్ వార్షిక నివేదికను చదివారు

మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. కె రెడ్డి ఉత్సవ కార్యక్రమాలను ప్రారంభిస్తూ ఈ సంస్థకు ప్రభుత్వంనుండి సహాయం అందేటట్టు చూడగలనని హామీ ఇచ్చారు, కానమండలిసభ్యుడు శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ గ్రంథాలయ ఉద్యమం ప్రాముఖ్యాన్ని ప్రస్తావించి తెలంగాణా రాజకీయాలలో శ్రీ మాడపాటి హనుమంతరావు నిర్వహించిన పాత్రను వివరించారు. రాజకీయాలలో పాల్గొనకుండా వాటిని తెలుసుకొన వలసినదని ఆయన విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

మహబూబ్ నగర్ పంచాయతి సమితి బ్లాక్ అధ్యక్షుడు శ్రీ రామకృష్ణారెడ్డి శ్రీ యల్. వెంకటరెడ్డి వి. డి. ఓ. ఎస్ ఆ. ఓ ప్రభృతులు ఉపన్యసించారు శ్రీ గోపాల రెడ్డి వందనసమర్పణ చేశారు.

ఫిజీలో వివక్షత కల్పనకు బ్రిటన్ ప్రయత్నం

సమితి సంఘ సమావేశంలో భారతప్రతినిధి నిశిత విమర్శ

ఐక్యరాజ్యసమితి, మే 18 (రాయిటర్)

ఫిజీ ప్రజలమధ్య బ్రిటన్ విభేదాలు కల్పించన్నదని పాలకాధికారులు ఆ ప్రజలకు బదలీచేయడంలో జాప్యం చేస్తున్నదని ఇండియా నిన్న విమర్శించింది.

మత, జాతి వివక్షప్రాతిపదికపై ఫిజీ ప్రజలను చీల్చడానికి బ్రిటన్ అనుసరిస్తున్న ఎత్తుగడలు కొత్తవానని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి చెందిన పలనలత్వి నిర్మూలనా వ్యవహారాల సంఘసమావేశంలో భారత ప్రతినిధి శ్రీ సి గిర్ జాప్ అన్నారు. ఫిజీ జాతి వారనీ, భారత జాతీయులనీ అక్కడి ప్రజలను విభజించడం బ్రిటన్‌తో తగదా అది కేవలం 'విభజించి పాలించు' అనే పాతఎత్తుగాడే అ ప్రజలందరూ ఫిజీ ప్రజలేనని ఆయన అన్నారు

కొన్ని శక్తులకు ముఖ్యంగా శ్వేత జాతులకు మిగతావారికంటే వోటింగ్ హక్కులు అదికంగా ఇవ్వడం చూస్తే రొడీషియా పరిణామాలు తలపునకు వస్తున్నాయనీ ఆయన హెచ్చరించారు

వచ్చేనెలలో నాల్గవ తరగతి నిబ్బంది సంఘ వార్షికసభలు

హైదరాబాద్, మే 13

అఖిల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బాలుర ఆరవ తరగతి సిబ్బంది కేంద్రమ ఆరవ వార్షికసభలు వచ్చేనెల 3, 4 తేదీలలో నామమకొండ (వరంగల్)లో జరుగుతాయి. ప్రతినిధుల సమావేశాన్ని రాష్ట్ర ఆర్థికమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ప్రారంభిస్తారని సంఘాధ్యక్షుడు ప్రకటించారు ఈసభలకు హాజరు కావలసిందిని ఆయన ఆ యా జిల్లాల బాలురవరగతి ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

ప్రజావాణి

దేవాలయాలలో అపరిశుభ్రత

అయ్యా!

అన్నివిధాలా పవిత్రతకు మారుపేరుగా మనవలసిన దేవాలయాలు నేడు నిర్వీర్యార్థంగానే కాక అపరిశుభ్రతకు కూడా అలవాలం కావడం విచారకరం. దేవాలయాల ఆవరణలోని కొనేటి నీరు కూడా నూతుత్సవాలకు నిలయాలుగా ఉన్నాయి దేవాలయాల పరిసరాలలోనే మద్యపానం జరిగి బలి మొదలైనవి జరుగుతున్నాయి ఒక వైపున అపరిశుభ్రత మరొకవైపున అసమర్థత కాండచేస్తున్న కారణంగా దేవస్థానాల వల్ల భక్తులకు ఇబ్బందిగా ఉన్నది. కొన్ని దేవాలయాలలో పూజారులు సరిగా అర్చన కూడా చేయడం లేదు.

కాబట్టి ఈ పరిస్థితిని నివారించడానికి అటు ప్రభుత్వస్థాయిలో దేవాదాయ ధర్మదాయ శాఖ వారు అటు గ్రామ స్థాయిలో దేవాలయ కమిటీ పంచాయతి సమితులవారూ శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను

డి బాలయ్య
ప్రధాన కార్యదర్శి
అర్బన్ కేంద్ర

రామారెడ్డి

* * * *

బద్వేలు తాలుకాలో కరువునివారణకు సూచనలు

అయ్యా!

బద్వేలు తాలూకాలోని వరిలేటిపడమటిప్రాంతంలోనూ వర్షాలు లేక కరువు పరిస్థితి ఏర్పడింది. వరిలేటిపడమటి ప్రాంతమంతటిని కరువుప్రాంతగా ప్రకటించి, తిప్పురెమిషన్ యిచ్చి కరువు పనులు ప్రారంభించి అక్కడి రైతులను, కూలీలను కాపాడవలసిన సరిగా జిల్లా పరిషత్ సమావేశంలోను కానసభలలోను లోగడ పలుమార్లు విజ్ఞప్తి చేసాను. ప్రత్యేకంగా జిల్లా కలెక్టరుకు కూడా ఈ విషయం పై విజ్ఞప్తి చేసాను. దీని ఫలితంగా నరసాపురం పాపిశెట్టిపల్లె కత్తెరగండ్ల వరికుంట్ల బాయనిపల్లె ఉప్పలూరు, కొండపేట, తెల్లపాడు బాలాయపల్లె ఆకేతొమ్మిది రెవెన్యూ గ్రామాలను మాత్రమే కరువుప్రాంతంగా ప్రకటించి తిప్పురెమిషన్ యిచ్చి హామీలు చర్యలు గైకొనడానికి సమ్మతించారు. కాని రెవెన్యూ అధికారులు నిష్పాక్షిక దృష్టితో పరిశీలిస్తే అక్కడ ఉన్న మరికొన్ని గ్రామాలను కరువు ప్రాంతంగా ప్రకటించవలసివున్నది. రామాపురం ఇటుగుళ్ళపాడు, అంబవరం, మల్లెపల్లి బాగిశెట్టిపల్లి, చేలటూరు పెద్దిరాజు పల్లి పోమిరెడ్డిపల్లె కమ్మవారిపల్లె, గొడ్డమీదు, పూండ్లచెన్నుపల్లె మొదలైన గ్రామాలు కూడా పూర్తిగా కరువుకు గురియైనవి. దీనిని ప్రభుత్వంగుర్తించి కరువు ప్రాంతంగా ప్రకటించి సహాయ కార్యక్రమాలు ఆరంభించగలరని ఆశిస్తున్నాను. రెవెన్యూ మంత్రి స్వయంగా ఈ ప్రాంతాన్ని పర్యటించి పరిస్థితులు అర్థంచేసికొని తక్షణ సహాయం అందజేయవలసినదిగా కోరుతున్నాను. ఈ ప్రాంతమంతట రైతులు, పేదప్రజలు తినటానికి తిండి కట్టుకోవడానికి బట్టలేక నానావస్థలుపడుతున్నారు. రైతులను మాత్రము ఒత్తిడిచేసి భూమిశిస్తు బకాయిలు వసూలు చేసికొనిపోయారు. ఇట్టి దారుణ పరిస్థితులలో రైతులను యిబ్బందిపెట్టడం ప్రభుత్వం చేయదగిన పనికాదు. కాబట్టి వెంటనే వారికి జీవనవృత్తి కల్పించడానికై కరువు పనులక్రింద ఈ క్రింద మాచించిన కార్యక్రమాలు చేపట్టవలసినదిగా కోరుతున్నాను.

కలసపాడు-తెల్లపాటి రోడ్ల నిర్మాణం, రంపాడు-ఉప్పలూరు రోడ్ల మరమ్మతు, నరసాపురం-వరికుంట-జ్యోతి రోడ్డు నిర్మాణం, పాపిశెట్టిపల్లె-వడ్డమానురోడ్డు నిర్మాణం, బాగిశెట్టిపల్లె మండి ప్రధ్యాంగోరి మఠం వరకూగల రోడ్డు మరమ్మతు మొదలైనవి రామాపురంరగ్గర సగిలేటికి అనకట్ట నిర్మించి కలసపాడు పెండ్లిమర్రి పిడుగుపల్లె, చింతలపల్లె, అక్కిసిద్దుపల్లె పోరుమామిళ్ళ చెరువులకు నీటిని సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల ఇటీవల ఆ కాలువ పూడిపోయి సరిగా నీరు రావడంలేదు. అందువల్ల పై చెరువుల క్రింది ఆయకట్టు భూములకు నీరు తక్కువ కావడం చూడవలసిన కార్యక్రమం ప్రభుత్వపై వున్నది. కాబట్టి రామాపురం దగ్గర సగిలేటిపై నిర్మించిన అనకట్టను యింకా 2 లేక 3 అ

వాణిజ్యభూమి

బొంబాయి స్టాక్ మార్కెట్‌లో స్టీల్స్ వాటాలధర తగ్గుదల

బొంబాయి మే 18 (పిటిఐ)

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజిలో వేడు వ్యాపారం మందకొడిగా సాగింది. టాటా ఇంజనీరింగ్ వాటాల కొనుగోలుకు ఉత్సాహంతో ముందడుగు వేశారు. అతే ధరలు స్వల్పంగా తగ్గినా నిలకడగా ఉన్నవి. మరి మిల్స్ వాటాలు తిరిగి అమ్మకాలలో ఉత్సాహం కనుపించలేదు. ధరలు సాధారణంగా తగ్గుముఖం చూపాయి

హ్యాల్మి టులో ప్లాంటింగ్ మతి ప్రకటనవల్ల కొంతగా ఒగ్గూడే ఫలితమేమీ లేదని స్టాక్ ఎక్స్ఛేంజి వర్గాలవారు భావించడం బహుశా ఈ పరిస్థితికి కారణం కావచ్చు.

స్టీల్స్ వాటాలలో టాటా అర్డినరీ ధర 148-25కు తగ్గింది ఇండియన్ బరన్ 28-90కి తగ్గింది. టెక్స్‌టైల్స్‌లో వెంచరీ మిల్స్ వాటాల అమ్మకాలలో కొంత గిరాకీవల్ల ధర వాటుగుపాయింటు తగ్గి 52కు చేరింది. స్టాండర్డ్ 8-94కు తగ్గింది.

వ్యాపారం ముగింపువేళకు మొత్తం మీద ధోరణి ధరలలో తగ్గుముఖం వ్యక్తమైనది

సెక్యూరిటీలలో ధోరణి నిలకడగా ఉన్నది.

ప్రతి మార్కెట్

బొంబాయి ప్రతి మార్కెట్‌లో నేడు ధోరణి ఉత్సాహవంతగా లేదు. మొత్తం వేయి రేళ్ళ వ్యాపారంపొగింది మొత్తమీద ధోరణి నిలకడగా ఉన్నది.

సూనెగింజల మార్కెట్

బొంబాయి సూనెగింజలమార్కెట్‌లో ధోరణి నిలకడగా ఉన్నది. అవిశ గింజల ధర బాగా పెరిగింది. కాని అవిశమీద ధరలో తగినంత పెరుగుదల లేదు.

వేరు పెనగ ధర దాదాపు యథాతథంగా ఉన్నది.

నేటి ముగింపుధరలు

ఆముదాలు జూన్ 116-87 వేరు పెనగ పెద్దవి 107, వేరుపెనగమాలె 46-90

అవిశ గింజలు జూన్ 141-50 సెప్టెంబర్ 147-25.

యూనిట్ ట్రస్ట్

రేపు మే 14 వ తేదీన అమలులో ఉండే యూనిట్ ట్రస్ట్ యూనిట్ అమ్మకం తిరిగి కొనుగోలు ధరలలో మార్పు లేకుండా, ఈ క్రింది విధంగా ఉన్నాయి.

అమ్మకంధర: రు. 10-60
తిరిగి కొనుగోలుధర: రు. 10-10

హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజి

హైదరాబాద్, మే 18

హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజి సభ్యుడు. మాజీ అధ్యక్షుడు అయిన శ్రీ బంకటలాల్ బద్రుకా మృతివల్ల స్టాక్ ఎక్స్ఛేంజికి నేడు మూసివేశారు.

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి

కలకత్తా, మే 18

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజిలో నేడు వ్యాపారం నిలకడ ధోరణితో ప్రారంభమై విదేశ ఆర్థిక సహాయం అవకాశాలపై పార్లమెంటులో ప్రాన్సింగ్ మంత్రి ప్రకటన దృష్ట్యా మధ్యాహ్నానికి వ్యాపారం కొంత చురుకుగా సాగింది.

ఇండియన్ బరన్స్ వాటాల ధర 26-90 తో ప్రారంభమై వ్యాపారం ముగింపు వేళకు 27-06 కు పెరిగింది టెక్స్‌టైల్స్ మిషినరీ వాటాల ధర 20-90 నుండి 21-06 కు పెరిగింది ఇండియన్ కాపర్స్‌కూడా 8.11 నుండి 8-15 కు పెరిగింది.

సెక్యూరిటీలలో ధోరణి నిలకడగా ఉన్నది.

మద్రాసుస్టాక్ ఎక్స్ఛేంజి

మద్రాసు, మే 18

మద్రాసుస్టాక్ ఎక్స్ఛేంజిలో ముఖ్యమైన వాటాల ధరలలో నేడు హెచ్చు తగ్గులు ఏర్పడ్డాయి. వ్యాపారంముగింపు వేళకు మిశ్రమ ధోరణి కనుపించినది.

మగర్స్‌లో డక్కన్ వాటాల కొనుగోలుకు గిరాకీ ఫలితంగా ధర మూడు పైసలు పెరిగింది. ప్లాన్‌టింగ్స్, టెక్స్

ఎ.ఐ.సి.సి. సభల ముందు స్వర్ణకారుల ప్రదర్శనలు

వెల్లూరు, మే 18 (యు.యస్.ఐ.)

బంగారం కట్టలోలును రద్దు చేయాలని కోరుతూ బొంబాయి ఎ ఐ సి సి. సభల ముందు ప్రదర్శనలు జరపడానికి అఖిల భారతీయ స్వర్ణకార సంఘం నిశ్చయించినదని సంఘం ప్రభావ కార్యదర్శి శ్రీ అనిల్ కాను ఒక సర్క్యులర్ ద్వారా తెలియ చేశారు.

ధరల హెచ్చింపునకు ప్రభుత్వమే కారణం

నగర కమ్యూనిస్టు కౌన్సిల్ విమర్శ

హైదరాబాద్, మే 18 ఏ.ఎన్.ఐ

భారత కమ్యూనిస్టుపార్టీ హైదరాబాద్ నగరశాఖ కౌన్సిల్ ఈనెల 11న సమావేశమై జీవితావసర వస్తువులు కట్టలోలు వస్తువుల ధరలలో ఏర్పడిన పెరుగుదలను కఠినతరంగా విమర్శించింది.

సమావేశానికి శ్రీ ఏ జగదీశ్వరరాజ్ అధ్యక్షత వహించారు శ్రీయుతులు మక్దూం మొహియుద్దీన్, మోహిత్ సేన్ సాధారణ కార్యదర్శి స్థితిగతులపై నివేదికలు సమర్పించారు గోధుమలు చక్కెర, నూనెలు మిర్చి, చింతపండు మొదలైన నిత్యవస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోవడానికి కారణం అక్రమ లాభార్జనాపరులేనని, ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పాటుపడవలసిందిపోయి దురాశాపరులైన వ్యాపారస్తులకు దోపిడీ చేకూర్చడం ఘోరమని నగర కమ్యూనిస్టుపార్టీ కౌన్సిల్ తీర్మానంలో విమర్శించింది.

మిల్లర్ల నుండి ధాన్యం సేకరించే విధాన మవలంబించడంవల్ల రైతాంగానికి మిల్లర్ల నుండి తక్కువ ధర గిట్టుబాటుకాదని ఇటు వినియోగదారులు అత్యధికధరలు చెల్లించవలసి వస్తున్నదని మర్యాద మిల్లర్లకు విపరీతంగా లాభాలు వస్తున్నాయని తీర్మానం వివరించింది

ఆహార కార్పొరేషన్‌లో అత్యధిక వేతనాలుగల అధికారుల సంఖ్య హెచ్చింపువల్ల నిర్వహణ వ్యయం పెరిగి రిక్తులు చాలా ఎక్కువై పోయాయని కూడా కమ్యూనిస్టుపార్టీ నగరశాఖ విమర్శించింది.

ప్రభుత్వం ధాన్య సేకరణ విధానాన్ని మార్చాలి. ఆహార కార్పొరేషన్‌లో దుబారా తగ్గించాలి ఆహార దాన్యాలు, పప్పులు మిర్చి చింతపండు కూడా నిత్యావసరధరలపై అమ్మే ఏర్పాటు చేయాలని పార్టీ ప్రభుత్వానికి సూచించినది

రిపబ్లిక్ పార్టీ కంపెనీని బిల్లాలకు అప్పగించవద్దని ప్రాగాటూల్స్‌కు అప్పగించాలని కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వాన్ని కోరింది

ఎ ఎన్. టి యు. సి. కార్యకులు పాల్గొన్న గుండా చర్యలను పార్టీ ఖండించింది. పరిస్థితి చేయిజారి పోకడానికి ముందే ప్రభుత్వం జోక్యం చేసుకొని తగు చర్యలు గైకొనాలని నగర కమ్యూనిస్టుపార్టీ హెచ్చరించింది.

దృష్టి దాతలకు ఆర్థిక సహాయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మే 18

మరణానంతరం తమ నేత్రాలను అంధులకు ఉపయోగార్థం దానంగా ప్రకటించే పేదవారికి ఒక్కొక్కరికి 15 రూపాయల చొప్పున మరణసమయంలో అంతిమ సంస్కారాలకోసం ఇవ్వాలని దృష్టిదాన సంస్థ నిర్ణయించింది.

ఈ సంస్థ కార్యదర్శి శ్రీ జోశ్రీ లాల్ కావడియా పై ప్రకటన చేశారు.

ఎంతోమంది పేదవాళ్లు మరణించినప్పుడు దహనాదిళాలు జరుపడానికి అప్పులు చేయడం సర్వసామాన్యంగా జరుగుతూ ఉంటుందని మృతుని నేత్రాలను దానం చేయగలమని వారసులు లేక సంబంధీకులు ప్రకటిస్తే అప్పటికప్పుడు 15 రూపాయలు చెల్లించడానికి సిద్ధపడుతున్నామని శ్రీ కావడియా తమ పథకాన్ని వివరించారు

ఇప్పటికి దృష్టి దాతల సంఖ్య 600కు చేరుకున్నదని వీరిలో ఇద్దరు రాష్ట్ర మంత్రులుకూడా ఉన్నారని ఆయన తెలిపారు.

దృష్టి దాతల పేర్లను నమోదు చేయడానికిగాను ప్రతి ఫ్యాక్టరీలోను కమిటీల ఏర్పాటు చేయవలసినట్లు ఆయన ప్రకటించారు. ఇలాటి కమిటీల నిధివరకు 40 దాకా ఏర్పాటు చేసినట్లు ఆయన ప్రకటించారు.

ఇండియా సూచనకు పాకిస్తాన్ విముఖత

న్యూఢిల్లీ, మే 18 (పి.టి.ఐ)

పోరాటసమయంలో ఉభయ దేశాలలోను నిర్బంధించిన సరకులను తిరిగి ఆయా దేశాలకు ఇచ్చి వేయడంపై చర్చలు జరపాలని భారతదేశం చేసిన ప్రతిపాదనపట్ల పాకిస్తాన్ ఇంతవరకు ఆసక్తి చూపడం లేదని హౌజింగ్ మంత్రి శ్రీ మనూభాయ్‌షా నేడు లోక్ సభలో ఈ సమస్య పరిష్కారంపట్ల "మన మించా ఆశపడబుతోంది"నని శ్రీ షా ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు

పాకిస్తాన్ వైఖరి దృష్ట్యా సింధు జలాల ఒప్పందంక్రింద పాకిస్తాన్‌కు చెల్లించవలసిన 8 కోట్ల రూపాయల మొత్తం చెల్లించకుండా నిలిపి వేయాలని శ్రీ వాఢ్‌పాయ్ చేసిన సూచనను మంత్రి తోసిపుచ్చారు.

ఈ అంశాన్ని అంతర్జాతీయ ట్రిబ్యునల్‌కు నివేదించే సమస్యే లేదని కాబినెట్ కార్యదర్శి ఉపమంత్రి తెప్పారు. పోరాట సమయంలో పాకిస్తాన్‌లో సుమారు 9 కోట్ల రూపాయల (భారత) సరకులను నిర్బంధించారు.

సామూహికంగా వారం రోజులు గోతాల మిల్లుల మూసివేతకు నిర్ణయం

న్యూఢిల్లి, మే 18 (పి.టి.ఐ)

జనవరి కొరతగోతాల కారణంగా అన్ని బిల్లులనుసామూహికంగా ఒక వారం రోజులపాటు మూసివేయాలని ఇండియన్ జూట్ మిల్స్ అసోసియేషన్ నిశ్చయించినట్టు మంత్రి శ్రీ మనుభాయ్‌షా నేడు లోక్ సభలో వ్రకటించారు.

ఒకవ్యక్తి వ్యవయ ప్రశ్నకు సమాధానమిస్తూ స్వీషా విషయం తెప్పారు

మిలుల మూసివేత ఫలితంగా అమవ వార లిని యోగం ఒక లక్ష యాభై వేల కేట్ల తగ్గవచ్చునని మంత్రి అన్నారు.

(తొలి చిరకి వారంలో మిల్లుమూసివేత జరగగలదని అసోసియేషన్ ప్రతినిధి ఒకరు నేడు కలకత్తాలో ప్రకటించారు

రాష్ట్రంలో పటుంబ నియంత్రణ పథకాల అమలుకు 95 లక్షలు

హైదరాబాదు మే 18

పట్టణప్రాంతాలలో కుటుంబ నియంత్రణను గురించి చర్చించడానికి ఏర్పాటైన మంత్రుల ఉపసంఘం సమావేశంలో పాల్గొని స్థానిక స్వపరిపాలన మంత్రి శ్రీ చెన్నారామారావు నేడు ఢిల్లి నుండి తిరిగి వచ్చారు.

కాలావరణం సరిగా లేనందున సమావేశాన్ని శ్రీనగరి లో ఏర్పాటు చేయలేదని శ్రీ నాయుడు తెలియ చేసారు.

రాజస్థాన్, బీహార్ మహారాష్ట్ర మైసూరు రాష్ట్రాలకు చెందిన స్వపరిపాలన శాఖల మంత్రులు కూడా ఈ సమావేశాలకు హాజరైనారు.

మునిసిపాలిటీలు ఉన్న పట్టణ ప్రాంతాలలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను ప్రజాదరణ పొందేటట్టు చేయడానికి గైకొనవలసిన చర్యలను గురించి సమావేశం చర్చించింది ఈ సమావేశంలో కాలాన్కాలికంగా కొన్ని నిర్ణయాలను గైకొన్నారు. వచ్చే నెల ప్రసగర్ లో తిరిగి సమావేశమైనప్పుడు ఈ ప్రతిపాదనలను, పథకాలను ఖరారు చేస్తారు.

వర్తమాన సంవత్సరంలో మన రాష్ట్రంలో ఈ పథకాలను అమలు జరపడానికి 95 లక్షల రూపాయలు కేటాయించారు.

విజయవాడలో జరిగిన అగ్ని ప్రమాదాలనుగురించి స్వయంగా చూసి తెలుసుకోవడానికిగాను ఆయన రేపు అక్కడికి వెళ్ళవచ్చు.

థాయ్‌లాండ్ నిర్ణయంపై చైనా ఆక్షేపణ

పీకింగ్, మే 18 (రాయిటర్)

దక్షిణవియత్నామ్‌కు సౌకర్యాలను సహాయంగా పంపడానికి థాయ్‌లాండ్ గైకొన్న నిర్ణయాన్ని చైనా నేడు ఆక్షేపించినది.

కొద్దియుద్ధనౌకలు కొద్ది విమానాలు కొన్ని వందలమంది సైనికులను పంపించినంతమాత్రాన వియత్నామ్‌లో అమెరికాను కాపాడటం ఎవరి తరమూ కాదని చైనా విదేశాంగశాఖ ఒక ప్రకటనలో విమర్శించినది.

వార్తా సంస్థపై హక్కుల తీర్మానం ప్రతిపాదనకు కామత్ ప్రయత్నం

న్యూఢిల్లి, మే 18 (యు ఎన్ ఐ)

ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు జార్జి వుడ్స్‌తో శ్రీ అశోక్ మెహతా చర్చలనుగురించి "ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా" న్యూయార్క్ విలేకరి పంపిన వార్తపై ఏ. ఎన్. పి. సభ్యుడు శ్రీ హెచ్. వి కామత్ హక్కుల తీర్మానం ప్రతిపాదించడానికి ప్రయత్నించారు.

హార్లి మేంటులో చేయవలసిన ప్రకటనను గురించి బ్యాంకు అధ్యక్షుడితో ఒక అవగాహనకి రావడానికిగాను శ్రీ మెహతా ఆయనను కలుసుకున్నట్టు పి టి ఐ విలేకరి వార్త పంపాడని శ్రీ కామత్ చెప్పారు సభలో చేయవలసిన ప్రకటనను గురించి కాను బ్యాంక్ అధికారుల ఆమోదం పొందే ప్రయత్నం చేయలేదని మెహతా నిన్న ఖండితంగా ప్రకటి చారనికూడా ఆయన అన్నారు

హక్కుల తీర్మానాన్ని స్వీకరించే ముందు పైవార్తాసంస్థ నుండి అట్టి వార్త వచ్చినదో లేదో తెలుసుకోవలసిన స్పీకర్ శ్రీ హుకమ్‌సింగ్ ప్రకటించారు.

ప్యారేలాల్ కంపెనీ వ్యవహారాలపై లోక్‌సభలో ప్రశ్నలు

న్యూఢిల్లి, మే 18 పి టి ఐ

అక్రమ వ్యవహారాలు సాగిస్తున్న సంస్థలుగా పరిగణించిన సంస్థలకు ప్రభుత్వం ముడిసరకులు సరఫరా చేస్తూ అనుసరించిన పద్ధతిపై కాంగ్రెస్ సభ్యులు ప్రతిపక్షసభ్యులు కూడా నేడు నిశితంగా విమర్శించారు.

ప్రభుత్వానికి సరఫరాలు అందచేసే కంపెనీలను "బ్లాక్ లిస్ట్" చేయడం లేక "సస్పెండ్" చేయడమంటే దానితో పాటు ముడి సరకుల సరఫరా నిలిపి వేయడం కాదని సరఫరాల శాఖా మంత్రి శ్రీ కె. రఘురామయ్య చేసిన ప్రకటనపై పలువురు సభ్యులు నిశిత విమర్శ చేసారు

శ్రీయుతులు అమీన్‌చంద్ ప్యారేలాల్, భేమ్‌చంద్ రాజీకుమార్ కాను కృష్ణ కుల్కర్ణిరాయ్ కె. కోహెన్ వంటి కంపెనీలు అక్రమ వ్యవహారాలు సాగిస్తున్నట్టు పరిగణించడం లేదా ఆ కంపెనీలతో వ్యాపారంస్పెండ్ చేయడం జరిగినదా అని శ్రీ రాజేశ్వర్ పటేల్ అడుగగా అమీన్‌చంద్ ప్యారేలాల్ కంపెనీ మార్చి మే 1964 మే నెలనుండి 1957 జనవరి వరకు "బ్లాక్ లిస్ట్" చేయబడినదని, ఇతర కంపెనీలతో వ్యాపారాన్ని సస్పెండ్ చేయలేదని మంత్రి సమాధానం చెప్పారు

అమీన్‌చంద్ ప్యారేలాల్ కంపెనీకి ఇటీవలి సంవత్సరాలలో అందచేసినముడి సరకుల సరఫరా, కంపెనీ వ్యవహారాలపై సభ్యులు ప్రశ్నల వర్షం కురిపించారు.

అమీన్‌చంద్, కొత్త పేర్లతో కొత్త కొత్త కంపెనీలు ఏర్పాటుచేసి ప్రభుత్వం నుండి సరఫరాలు పొందుతూనే ఉన్నమాట వాస్తవమేనా అని శ్రీ ప్రకాశ్ వీర్ శాస్త్రి అడిగారు. పబ్లిక్ అకౌంట్ కమిటీ నివేదికలో ఒక మంత్రిని అప్పటి కార్యదర్శిని కూడా విమర్శించిన మాట వాస్తవమేనా అని ఆయన అడిగారు. ఈ ప్రశ్నకు ఖచ్చితమైన సమాధానం చెప్పాలని శ్రీ మహావీర్ త్యాగి శ్రీ భగవత్ ఝా ఆజాద్ అడిగారు. మంత్రిని విమర్శించలేదని. అతే నివేదికలో అప్పటి కార్యదర్శిని విమర్శించడం జరిగినదని పరిశ్రమల మంత్రి సమాధానంచెప్పారు.

భీషణ పోరాటంలో 175 మంది వియత్ కాంగ్ గెరిల్లాల మృతి

బాంకాంగ్, మే 18 (రాయిటర్)

అమెరికాకు చెందిన వియత్నాంగ్ దళాలకు మధ్య నిన్న సెంట్రల్ సౌత్ వియత్నామ్‌లోని పరిపాలాలలో భీషణ పోరాటం జరిగింది

ఏడుగంటల పేపు జరిగిన ఈ సంఘర్షణలో 175 మంది గెరిల్లాలు మరణించినట్టు అమెరికన్ అధికారులు తెలుపుతున్నారు

వియత్నాంగ్ గ్రామంపై అమెరికన్ విమానాలు శతఘ్నిదళాలు దాడిచేసిన ఫలితంగా 120 మంది గెరిల్లాలు మరణించారు గెరిల్లాలుతాగిన గ్రామాన్ని వియత్నాంగ్ పదిలంగా కాపాడుకొంటూ వచ్చారు.

కాంగ్రెస్‌లో చీలికలు లేవని సంజీవరెడ్డి వివరణ

[ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి]

కరీంనగర్, మే 18

కాంగ్రెస్ వాదులలో విభేదాలుండవచ్చునని, అతే కాంగ్రెస్ సంస్థలో మాత్రం చీలికలులేవని కేంద్ర రక్షణ శాఖామంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ అన్నారు

కాంగ్రెస్ సంస్థను స్థాపించినప్పటి నుండి కాంగ్రెస్ వాదులలో విభేదాలు ఉన్నాయని, ఆమాటకు వస్తే దేశంలో విభేదాభిప్రాయాలు లేని రాజకీయ పార్టీ యేదీలేదని అతే యీ అభిప్రాయభేదాలుపార్టీ నిర్జీవమైనదిగా కాదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు వ్యక్తిగతమైన అసూయ విద్వేషాలు పార్టీ రాజకీయాలలో చొరబడకూడదని ఆయన అన్నారు.

కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ సంజీవరెడ్డి పై విధంగా అన్నారు విభేదాలను కొనసాగనివ్వరాదని అభిప్రాయానికి కాక దేశానికికూడా హాని చేయగలవని మంత్రి హెచ్చరించారు.

కరువుపరిస్థితులను గూర్చి ప్రస్తావిస్తూ జాగ్రత్తసంపాగర్ డామ్ నిర్మాణం జాలుగు సంవత్సరాలు ముందుగా పూర్తయిఉన్న పక్షంలో ఆహారధాన్యాలకై అమెరికాను అర్థించవలసి వచ్చేది కాదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు

వచ్చే జనరల్ ఎన్నికలకు ఇప్పటి నుండే తయారు కావాలని కాంగ్రెస్ పార్టీని పటిష్ఠం చెయ్యాలని కార్యకర్తలకు శ్రీ సంజీవరెడ్డి విజ్ఞప్తి చేసారు

గ్రామాలకువెళ్ళి, అక్కడి పరిస్థితులు వారి ఇబ్బందులు స్వయంగా తెలుసుకోవాలని సామాన్యులనుండి కూడా ఎన్నికల విధికి చిన్న మొత్తాలు చేకరించాలని ఆయన అన్నారు.

కేవలం మంత్రుల ఉపన్యాసాలు విని, ప్రజలు వోట్లు వెయ్యరని కార్యకర్తలు గట్టిగా కృషిచేసే వ్యక్తిగత సంబంధాలు పెంచుకోవడం వల్లనే వోట్లు సంపాదించుకోగలమని ఆయన అన్నారు

వచ్చే మూడు సంవత్సరాలలోపే పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయ్యేటట్టు చూడటానికి గట్టిగా కృషి చేయగలనని అవసరమైనచో నహోయానికై కేంద్రాన్ని అర్థించగలమని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు

శ్రీ కె కొత్తాకారావు మంత్రులకు స్వాగతం చెప్పారు.

యువజన కాంగ్రెస్ మహాసభ

(1వ పేజీ తరువాయి)

ముందుకు రాజాలని ముఖ్యమంత్రి అన్నారు.

వ్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి వరప్రసాదరావు మాట్లాడుతూ, యువకులపై ప్రత్యేకమైన బాధ్యతలు ఉన్నాయని దేశాభ్యుదయానికి కృషి చేయాలని అన్నారు.

కన్వీనర్ శ్రీ ఎం. సత్యనారాయణ రెడ్డి స్వాగతం చెప్పారు.

తెలంగాణా రాయలసీమ. ప్రాంతాలలో యువజనోద్యమం బాగా విస్తరించినదని శ్రీ పి. గోవర్ధనరెడ్డి అన్నారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి మహాసభలు జూలై నెలలో జరుగగలవని ప్రకటించారు.

శ్రీ కైపాల్ రెడ్డి వందన సమర్పణ చేశారు. రెండు రోజులపాటు జరిగే మహాసభలకు తెలంగాణా జిల్లాలకు చెందిన 328 మంది ప్రతినిధులు హాజరైనారు.

నాగా విద్రోహులకు పాకిస్తాన్ నుండి ఆయుధాల సరఫరా

సాక్ష్యాధారాలు కలవని రాజ్యసభలో హోమ్‌మంత్రి నందా ప్రకటన

న్యూఢిల్లి మే 18 (పి టి ఐ. యు.యస్.ఐ)

నాగా విద్రోహులు ఉపయోగిస్తున్న ఆయుధాలను పాకిస్తాన్ సరఫరా చేసినదని తెలియచేసే సాక్ష్యాధారాలు ప్రభుత్వంవద్ద కలవని నేడు రాజ్యసభలో హోమ్‌మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రకటించారు

తూర్పు పాకిస్తాన్‌లో మిజోలకు గెరిల్లా యుద్ధపద్ధతులలో తర్ఫీదునిస్తున్నారు గైడు శిబిరాలు కూడా నేడువడిన నివని శ్రీ ఎం. గోవిందరెడ్డి ప్రశ్నకు సమాధానంగా శ్రీ నందా చెప్పారు.

నాగా విద్రోహులు మిజోలతో సంబంధం ఏర్పరచుకోకలిగారనని శ్రీ ఎ. బి. వాజపేయి ప్రశ్నించారు. నాగాలు మిజోలు ఉమ్మడిగా విద్రోహ చర్యలకు తలపడే ప్రమాదం కలదని సమాచారమేమైనా అందినదా అని కూడా వక్తృడు అడిగారు.

వారు అట్టి ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం లభించినదనీ, అతే ఆ ప్రయత్నాలలో చెప్పుకోదగినంత అభివృద్ధి సాధించలేకపోయారని శ్రీ నందా జవాబు చెప్పారు

గత మార్చి 4వ తేదీ తత్కాలిక మిజో విద్రోహులు ప్రభుత్వ కార్యాలయాలు సైనిక కేంద్రాలు పోలీసు స్టేషన్లపై 48 పర్యాయాలు దాడులు జరిపారని డిప్యూటీ హోమ్‌మంత్రి శ్రీ వి పి. కుర్లా అంకెలుకూడా ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

మిజో విద్రోహులవద్ద వివిధ రకాల ఆయుధాలు సుమారు వేయి ఉన్నట్టు అంచనా వేశారనీ, పాయుధులైన మిజో విద్రోహుల సంఖ్యకూడా దాదాపు అంతే ఉంటుందని డిప్యూటీ మంత్రి చెప్పారు.

మిజోవిద్రోహులపై దాడి చేయడమన్న ప్రశ్నలేదని, తిరుగుబాటును అణచివేయడానికి ప్రభుత్వం తగిన చర్యలను గైకొంటున్నదని ఆయన చెప్పారు.

ఘర్షణలోఇద్దరుమిజో విద్రోహుల మృతి

షిల్లాంగ్, మే 18

మిజో జిల్లాలో కొలోసిల్ అనేచోట గత బుధవారం మధ్యాహ్నంతర్వాత దళాలకు మిజో విద్రోహులకు మధ్య సంభవించిన ఘర్షణలో విద్రోహులు ఇద్దరు మరణించారని నేడిక్కడ అధికారికంగా తెలియ వచ్చింది.

ఇదిఇలా ఉండగా, సుమారు వేయి మంది బాగా విద్రోహులు శతఘ్నులు, తేలికరకం మరకుపాకులు ఇతర రకాల ఆటోమేటిక్ ఆయుధాలతో సహా ముడివూర్ లోని ఉక్రుల్ సబ్‌డివిజన్ లోనలు మూలలా విస్తరించినట్టు ఇంఫాల్ లో విశ్వసనీయ వార్తలు తెలుపబడ్డాయి.

మిజో జిల్లాలో చాలిహా పర్యటన

షిల్లాంగ్: మిజో జిల్లాలో శాంతి పరిస్థితిని పరిశీలించే నిమిత్త అస్సామ్ ముఖ్యమంత్రి శ్రీ బి.పి. చాలిహా నేడు సమావేశంలో మిజో జిల్లాకు వెళ్లనున్నారు. ఆయన రెండురోజులుఅక్కడే పర్యటనలో, మిజో జిల్లా ముఖ్యపట్టణమైన ఐజాల్, సహా తిరిగి సేంద్రమైన ఇంఫాల్ మరికొన్ని ఇతర ముఖ్య ప్రదేశాలను సందర్శించారు

శ్రీ చాలిహా రేపు గౌహాటికి తిరిగి వచ్చి అక్కడి నుండి విమానంలో ఢిల్లి వెళతారు మిజో జిల్లాలో శాంతి పరిస్థితి గురించి ప్రధానికి, హోమ్‌మంత్రికి ఆయన వివరిస్తారు

మిజో విద్రోహుల ఉద్యమ సన్నాహాలు

షిల్లాంగ్ మే 18

మిజో విద్రోహులు, అధ్యక్షతన కాలిలో భారీ ఎత్తున జరపదలచిన విద్రోహ చర్యల పథకంలో ప్రాథమిక చర్యగా మిజో స్త్రీలను, పిల్లలను మిజో జిల్లా నుండి మణిపూర్ లోని కురచందపూర్ ప్రాంతానికి తరలించడానికి మిజో నేషనల్ ప్రంటు సంకల్పించినట్టు ఇక్కడ విశ్వసనీయవర్గాలవారు నేడు తెప్పారు.

ఈ కార్యక్రమం ఇదివరకే ప్రారంభమైనదని కూడా అదే వర్గాలవారు అన్నారు.

లోహియా ఆరోపణపై సుబ్రహ్మణ్యం ఖండన

న్యూఢిల్లి, మే 18 (యు ఎన్ ఐ)

కరువు ప్రాంతాలలో సహాయ చర్యలకు సంబంధించిన నియమావళిని (కోడ్) గురించి పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేయడంద్వారా సభను పెడత్రోవ పట్టించారని డాక్టర్ రామ మనోహర్ లోహియా చేసిన ఆరోపణను ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు లోక్ సభలో ఖండించారు.

వివిధ రాష్ట్రాలలో నియమావళులను పాటించే సవరణలను గురించి శ్రీ సుబ్రహ్మణ్యం ఒక సమగ్ర ప్రకటన చేసారు. బాధితులకు సహాయం చేయవలసిన అవసరాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా గుర్తించినదని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

కరువుబాధితుల సహాయ నియమావళి అని అన్నా ఉపయోగించిన పదాలకు కేంద్ర నియమావళి అని ఎక్కడా అర్థంలేదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు "కరువు" ప్రకటించి నివారణకు గాను కరవాను చేసినట్టు చర్యలు తీసుకోవాలని డాక్టర్ లోహియా అభిప్రాయపడుతున్నట్లున్నదనీ ఈ మాటవను కాము వ్యతిరేకిస్తున్నామని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

తుపాను వీభత్సంలో 13 మంది మరణం

పాట్నా, మే 18 పిటిఐ

కాంపబాన్ జిల్లాలోనూ, ముజాఫర్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలోనూ వడగండ్లతోనూ తుపాను ఫలితంగా 13 మంది మరణించారు. అనేక మంది గాయపడ్డారు. ఈ ప్రాంతాలలో ఇది పరకెన్నడూ ఇంత ప్రచండమైన వాడుపులు వీచలేదు. కాంపబాన్ జిల్లాలో ప్రధానంగా కార్మికులకు ఈ వడగండ్లవాన ఎక్కువ నష్టం కలిగించినది. కాలుగైడు చేతులు మంది నిరాశ్రయులైనారు. చిన్నాభిన్నమైన టెలిఫోన్, టెలిగ్రాఫ్ సౌకర్యాలను పునరుద్ధరించడానికి కనీసం ఇంకొక వారంరోజులు పట్టవచ్చునని అంచనా.

పరిశోధన మండలిపై ఆరోపణల విచారణ

రాజ్యసభలో విద్యామంత్రి చాగ్లా స్పష్టీకరణ

న్యూఢిల్లి, మే 18 (పి టి ఐ)

వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధనల మండలి పనిచేస్తున్న తీరును దర్యాప్తు చేయడంకోసం పార్లమెంటరీ కమిటీని నియమిస్తానని శాంతిస్వరూప పథకమంత్రి ఇవ్వలేదని విద్యామంత్రి శ్రీ చాగ్లా నేడు రాజ్యసభలో స్పష్టం చేశారు

శ్రీ కాళీ పేయి తుంగారి ప్రశ్నకు సమాధాన మిచ్చిన సందర్భంలో శ్రీ చాగ్లా పై విధంగా అన్నారు.

మండలిపైవచ్చే ఫిర్యాదులను కాను విచారించగలనని మాత్రమే లోగడ తెప్పానని మంత్రి స్పష్టంచేశారు

8 కమ్యూనిస్టు దేశాల నిపుణుల సమావేశం

నాంపోస్, మే 18 రాయిటర్

పెటుబడిదారీ వర్గాల కూటమి సభ్యులను అణచివేయడానికి సమస్యలను గురించి చర్చించేందుకు మార్గాలను గురించి చర్చించేందుకు 8 కమ్యూనిస్టుదేశాలకు చెందిన నిపుణులు ఇక్కడ సమావేశమైనారు

మాస్కో, లోగిన్‌బర్గ్, ఉలాన్ బాతర్, ప్రాగ్ తదితర ప్రాంతాలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటున్నారని ప్రకటించారు

సమావేశంలో పాల్గొంటున్న దేశాలని సోవియట్ యూనియన్ బల్గేరియా చెకోస్లావేకియా, హంగరీ పోలాండ్, రుమేనియా, మంగోలియా

కొత్తపరిశ్రమల ఏర్పాటు ఒక్కటే నిరుద్యోగసమస్య పరిష్కారానికిమార్గం

కాకినాడలో పారిశ్రామిక ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేస్తూ చెన్నారెడ్డి వివరణ

కాకినాడ, మే 18 (పిటిఐ)

దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న నిరుద్యోగాన్ని తగ్గించడానికి కొత్తగా ఉద్యోగావకాశాలు కల్పించడానికిగాను భారీమధ్యస్థ పరిశ్రమలు నెలకొల్పడం ఒక్కటే పరిష్కార మార్గమని ఆర్థికమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నిన్న ఇక్కడ అన్నారు. స్థానికఇంజనీరింగ్ కళాశాలమైదానంలో పారిశ్రామిక ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తూ ప్రతిజిల్లాలోను ప్రతి సంవత్సరం ప్రదర్శనలు ఏర్పాటు చేయడానికై ఎగ్జిబిషన్ సొసైటీలు ఏర్పాటు చేయాలని అయన సూచించారు.

రాష్ట్రంలోని ప్రస్తుత విద్యుచ్ఛక్తి కొరత ముడిసరకుల కొరత చూచి పారిశ్రామికవేత్తలు నిరుత్సాహపడరాదనీ నవాళ్ళను ఎదుర్కోవడానికి సంస

పాక్, చైనాలురెండు దాడి జరిపినా ప్రతిఘటనకు చర్యలు

రాజ్యసభలో రక్షణమంత్రి చవాన్ హామీ

న్యూఢిల్లీ, మే 13 (పి.టి.ఐ)

చైనా పాకిస్తానీలు విడిపిడిగా దాడి చేసినా కలిసిచేసారా దాడిచేసిన ప్రతిఘటించడానికి అవసరమైన రక్షణను తీర్చుటకు సైన్యాలను రక్షణను ప్రతిపక్ష నేత వై. బి. చవాన్ రాజ్యసభలో హామీఇచ్చారు

సరిహద్దులలో చైనా పాకిస్తానీలు రెండు సైనికులుగా వచ్చినా పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొనగలమని ప్రభుత్వం నిశ్చయించుకున్నదని ఆయన చెప్పారు

సరిహద్దులలో చైనా పాకిస్తానీలు సైనిక సన్నాహాలు జరపడం, చేసినవి చేయడం, చేసినవి తొలగించడంపై వచ్చిన వార్తలను పురస్కరించుకొని ప్రవేశపెట్టిన శాల

డ్రైవరు కావలెను

వయస్సుమీద ఒక డ్రైవరు కావాలి మీకు ఐ.డి. బాజా. లేకపోతే ఆటో డ్రైవర్ పార్కింగ్ టాక్సీ వద్ద (టూరిస్ట్ అడ్డా) హైదరాబాద్ చిరునామాతో ఖండ్రపరిచండి.

ఆర్ -8788

13 ప్లాట్లు అత్యవసరి సారి వేలం

కాచీగూడా కెనరా బ్యాంక్ పక్క ప్రధాన రోడ్, సైదాబాద్ పోలీస్ ఆర్మ్డ్ రిజర్వు వద్ద (పహాడీగోడతోపాటు) 2-2-1058/1-2 నెంబరు బిల్డింగు ఆదివారం మే 15వ తేదీన ఉదయం 9 గంటలకు వేలంవేయబడును. వైశ్యాలం 3255 చ. గ

ఆంధ్రప్రదేశ్ ఆక్షనీర్స్
కమీషనర్ ఆఫ్ సేల్స్, హైదరాబాద్
ఫోన్: 41670

పాధ్యపడని వ్యాధులచే
రక్తహీనులైన
స్త్రీ పురుషులకుశుభవార్త

ఈ రోజు మీ రక్తంలో 24 గంటల పాటు జీవాణువులు తమ నలిచిన శరీర ఆరోగ్యము తిరిగి పూర్వస్థితి శరీరము శిథిలావస్థలన్ని విశ్వ మనిత కొన్నవి 24 గంటల్లోపల అనుభవము కలిగిన డాక్టర్ లాబొరేటరీలోపల సంతృప్తికర ఆరోగ్య స్థితి పొందండి. జ్వరం, ఏ కారణమువల్ల వచ్చినా సరే నివుంచకపోవడానికి హస్తవ్యగత్వానికి నిద్రలేమి స్థలనము విర్యస్థలనము అవుతక్తి చికిత్స మారు శాతం పెరుగుటలో చికిత్స పొందండి. నరములు బలహీనత (నైట్స్) ఒక బారములో నివారణ. ఇంకా స్త్రీలకు బహిష్టు సంబంధమైన అనేక బాధలు తిమ్మలు జ్వరాలు కూడా శ్రద్ధతో పరిశీలించ గలరు. అత్యుత్తమమైన వైద్యబలాలో నివ్వగలరు చికిత్సలో కూడా చికిత్స అతువబడును. అన్ని చికిత్సలు రహస్యముగా మంత బడును.

కోటు:-6 మనుష్యుని శరీరమ్ము పెత్తలని పూర్ణ పూర్ణ యున్నచో అది నమ్మకముతో జాగుచేయ బడును. స్త్రీ గుప్తవ్యాధి బదు లోపలలో మాత్రము జాగు చేయబడును.

కన్సల్టెంట్ రానా క్లినిక్
సై. యం. పి. పి. బిస్టాండు ఎదుట
కాచీగూడ
హైదరాబాద్-A. P

సోవియట్ యువజన సభలో పాల్గొనడానికి చైనా నిరాకరణ

హాంకాంగ్, మే 18 (ఎ. యస్. పి)

ఈ నెల 17 వ తేదీన మాస్కోలో జరుగనున్న సోవియట్ యువజన మహాసభలో పాల్గొనాలన్న ఆహ్వానాన్ని చైనా తిరస్కరించినదని పెకింగ్ రేడియో ప్రకటించినది.

సోవియట్ యువజన సంఘం సోవియట్ నాయకుల చేతులలో పూర్తిగా మారిపోయినదనీ. పెట్టుబడి విధానం పునరుద్ధరణను మరమంచేయడానికై సోవియట్ కమ్యూనిస్టు పార్టీ 28 వ మహాసభ ఆమోదించిన విధానాన్నే సోవియట్ యువజన సంఘం కూడా అవలంబిస్తున్నదని చైనా విమర్శించినది.

ఒరిస్సాలోపర్యటనకై ప్రధాని ఇందిరాగాంధీ భువనేశ్వర్ రాక

భువనేశ్వర్ మే 18 (పిటిఐ)

ఒరిస్సాలో కరువు పరిస్థితిని పరిశీలించడానికై ప్రధాని ఇందిరాగాంధీ నేడు మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు.

ప్రధాని ఇందిరాగాంధీకి విమానాశ్రయంవద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నిజాలింగప్ప త్రిపాఠి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు విజయకుమార్ పాణి స్వాగతమిచ్చారు.

కేంద్ర హోంమంత్రి వ్యవహారాల శాఖ స్టేట్ మంత్రి (శ్రీ) జగజ్జీవన్‌రావు, రక్షణశాఖ ఉపమంత్రి శ్రీమతి నందిని శతపథి కూడా ప్రధాని వెంట వచ్చారు.

విజయవాడబొంబాయిల మధ్య నేరుగా రైలు

పలహాసంఘసమావేశంలో
సభ్యుల సూచన

న్యూఢిల్లీ, మే 18 పిటిఐ

అన్నోమండి మధ్యగా బొంబాయిలకు నేరుగా రైళ్లు నడపాలని కేంద్ర రైల్వే సలహా సంఘంలో కొందరు పార్లమెంటు సభ్యులు మాటి చారు.

విజయవాడ బొంబాయిల మధ్య ఒక రైలు నడపాలని, బాల్లేర్ మండి కట్నీ అలహాబాద్‌ల మీదుగా ఢిల్లీకి ఒక రైలు నడపాలని విజయవాడనుండి కాకినాడ మీదుగా హైదరాబాద్ వరకు డీజిల్ ఇంజన్లను ప్రవేశపెట్టాలని ఈ సమావేశంలో సూచించారు.

కేంద్రమంత్రి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడే నగరానికి రాక

హైదరాబాద్, మే 18 (ఎ.ఎన్.ఎస్)

కేంద్రమంత్రి వర్గంలో సీనియరుగా విద్యుచ్ఛక్తి శాఖలమంత్రి పదవీభారాన్ని స్వీకరించిన తర్వాత శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహమ్మద్ మొదటిసారిగా రేపు ఇక్కడికి వస్తున్నారు అయనకు గౌరవ పార్లమెంటు సభ్యులలో ప్రముఖుడు శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ 1927 లో మిడ్లీ విశ్వవిద్యాలయంలో పట్టభద్రులయ్యారు అయన శాసనసభలో పారిశ్రామిక విధానం తీసుకొన్న తర్వాత స్వదేశానికి తిరిగి వచ్చి అలీఖర్ ముస్లిం యూనివర్సిటీలో న్యాయశాస్త్రానికి ప్రముఖుడు అయినారు. అతర్వాత అస్సాం రాష్ట్రానికి వెళ్లి అక్కడ స్థిరపడ్డారు. 1981 నుండి శాసనసభ సభ్యుడుగా వ్యవహరించారు. రాష్ట్ర కాబినెట్ లోను ప్రముఖపాత్రను నిర్వహిస్తున్నారు

ఐదిత్ మరణించిన వార్త నిజమేనని సుహర్తో ధృవీకరణ

జకార్తా మే 18 (రాయిటర్)

ఇండోనేషియా కమ్యూనిస్టు పార్టీ నాయకుడు డి ఎన్ ఐదిత్ మరణించారన్న వార్తను సాయుధ దళాల ప్రధాన సేనాధిపతి లెఫ్టినెంట్ జనరల్ సుహర్తో ధ్రువపరిచారు.

ఐదిత్ మరణం గురించి ఇప్పుడు ప్రజలకు తెలియజేయాలని జనరల్ సుహర్తో కేంద్ర జావాలోని సైనిక దళాల ప్రధాన వారిచారి కర్నల్ జాసిర్ హాదీ విలేకరులకు చెప్పినట్టు జాతీయ రేడియో ప్రతిక "కొంపాస్" విన్న ప్రకటించినది

పొద్దటూరు హరిజనవాడలో అగ్ని ప్రమాదం:20 ఇళ్లుదగ్ధ

హైదరాబాద్, మే 18

అక్కడికి 20 మైళ్ళ దూరాన ఉన్న చేవెళ్ళ తాలూకా పొద్దటూరు గ్రామంలోని హరిజనవాడలో ఈనెల 10న అగ్నిప్రమాదం సంభవించి 20 పూరిగుడిసెలు దగ్ధమైనట్టు తెలియవచ్చింది ఈ ఇల్లలోని నివసించే హరిజనులు నిరాశ్రయులై ఇబ్బందులకు లోనవుతున్నట్టు గ్రామ సర్పంచ్ తెలియజేస్తున్నారు.

ఆకాశవాణి ఆదివారం 15-5-1966

హైదరాబాద్-ఎ

406.4 మీ (740 కిలోసై)

ఉ 6-00 వందేమాతరం సుప్రభాతం కార్యక్రమప్రసారం 6-10 భక్తిరంజని (విజయవాడనుండి రిలే)6-40 ఆంగ్లంలో వార్తలు 6-45 మా కీ ముక్తావళి 6-50 వాద్యగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు:7-15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే) 7-30 అమరవాణి 7.45 లలితసంగీతం 8-00ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హైదరాబాద్ లివలెళ్ళ-00 సర్దంగ: హిందీలో కడంబ కార్యక్రమం 10-00 మరాటీ శ్రోతలకు 10-40 కన్నడ శ్రోతలకు 11-00 ప్రసారసమాప్తి.

మ: 12-30 బచ్చోంకేలియే 1-00 రంగవల్లి 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన. బృందగీతాలు 2-10 ఉర్దూలో వార్తలు 2-20 బాలవిహారం 3-00 ప్రతిధ్వనులు 4-00 ప్రసారసమాప్తి.

సా: 6-30 స్థానిక ప్రకటనలు 6-35 విజయవాడ వలె 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు.(ఉర్దూ) (హైదరాబాద్ నడపబడు మాత్రమే) 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 పిల్లలకు: 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష 7-25 ముఖ్య ప్రకటనలు. 7-30 సమస్యావుపరాణం (విజయవాడనుండి రిలే) 7-45 వేదు పిగ్గెట్టు ఎందుకు మాకాలి; ప్రసంగం 7-55 విరామ సంగీతం 8-10 విరామ సంగీతం 8-15 తుమ్మావు పాట 8-20 నగరవాణి నగర శ్రోతలకు 8-30 చిత్ర సీమ 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ప్రసంగం (ఉర్దూ) 9-40 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 9-45 నాటిక (ఉర్దూ) 10-15 భజనం హనుమాన్ చాలీసా: హిందీలో 11-00 ఆంగ్లములో వార్తలు 11-05 వాతావరణ సూచన ఆనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కడప

888.8 మీ (900 కిలోసై)

విశాఖపట్నం

333.6 మీ (980 కిలోసై)

సా: 5-30 నుండి రా: 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాదు మాత్రమే)

ఉ 6-00 హైదరాబాదు ఎ వలె 7-45 ప్రసార సమాప్తి

49. 02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎ వలె 8-30 సంగీతామృతం, 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

మ: 12-30 ఎన్. రామణ్ణుల 1-00 హైదరాబాద్ ఎ వలె 2-11 గానమధ 2-20 హైదరాబాద్ ఎవలె 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 5-30 హైదరాబాదు ఎ వలె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వలె 9-30 కర్ణాటక సంగీత కచేరి (విజయవాడనుండి రిలే) 10-30 హైదరాబాద్ ఎ వలె 11-05 వాతావరణ సూచన ఆనగణమన. ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ 840 కిలోసై)

ఉ 6-00 వందేమాతరం. సుప్రభాతం ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 మా కీ ముక్తావళి 6-50 వాద్య సంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ (సీనియర్లకు) 7-30 అమరవాణి (హైదరాబాదు నుండి రిలే) 7-45 మనద్ధ సంగీత 8-00ఆంగ్లంలో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 కొమ్మూరిలో 9-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 రాజా అగస్త్యాధ్ దేవకర్ణ: వయొలిన్ 1-00 రంగవల్లి (హైదరాబాద్ నుండి రిలే) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

3-00 హైదరాబాద్ వలె 4-00 ప్రసార సమాప్తి.

సా: 5-30 స్థానిక ప్రకటనలు 5-35 పెరటిలో పెన్నిధి రూపకం 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 వాద్య బృందం 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 వస్తుశాస్త్రం 6-30 వ్యావసాయిక విషయాలు (హైదరాబాద్ నుండి రిలే) 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష (హైదరాబాద్ నుండి రిలే) 7-25 ముఖ్య ప్రకటనలు. విరామ సంగీతం 7-30 వరనవిహారిని సమస్యా పూరణం 7-45 చిత్రతరంగిణి పిల్లల సంగీతం 8-15 ధనక్ హిందీలో కార్యక్రమము 8-30 రాజాఅగస్త్యాధ్ దేవకర్ణ: వయొలిన్ 9-00 ఆంగ్లంలో వార్తలు 9-30 దాసరి కృష్ణమూర్తి 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన, ప్రసార సమాప్తి

48 కోట్ల మేరకు అమెరికా నుండి రుణ సహాయం

ఒప్పందంపై న్యూఢిల్లీలో సంతకాలు

న్యూఢిల్లీ మే 18 (పిటిఐ)

వ్యావసాయిక పారిశ్రామికోత్పత్తికి ముఖ్యమైన పప్పుధాన్యాలను దిగుమతి చేసుకొనడానికి ఆర్థిక సంప్రతిని పెంచుకొనే నిమిత్తం ఇండియాకు పది కోటి డాలర్ల (47 కోట్ల 60 లక్షల రూపాయలు) మేరకు అమెరికా రుణ సహాయం అందజేయనున్నది.

దానికి సంబంధించిన ఒప్పందంపై భారత ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన కార్యదర్శి శ్రీ ఎస్. భూతలింగం, అమెరికా రాయబార కార్యక్రమ నిర్వహణాధికారి డాక్టరు జాన్ పి కాయిసి నేడు ఇక్కడ సంతకం చేసారు

వాన్ పైరస్ లోపాలు ఇనుము, ఉక్కు, బొగ్గుగనుల విభాగాలు పరిశ్రమలు యంత్రాలు. యంత్రసామగ్రి విభాగాలు సంబంధించి మొదట్ల వాటాలు దిగుమతికి అవసరమైన విదేశీమారక ద్రవ్యం ఈ రాయితీ ద్వారా లభిస్తుంది

ప్రాజెక్టులకూ సంబంధించిన ఈ రుణసహాయం అందజేయగలమని గత ఫిబ్రవరిలో అమెరికా ఉపాధ్యక్షుడు హంఫ్రీ ఇక్కడికువచ్చినప్పుడే ప్రకటించారు.

ఈ రుణసహాయాన్ని పురస్కరించుకొని ముఖ్యమైన పప్పుధాన్యాలకొరకు రాష్ట్రప్రభుత్వం ఇదివరకే లైసెన్సులు ఇవ్వడం ప్రారంభించింది

దీనితో అమెరికా అందజేసిన రుణ సహాయం మొత్తం 8,160 కోట్ల రూపాయలకు పెరిగింది

అమెరికాకు చెందిన అంతర్జాతీయ అభివృద్ధి సంస్థద్వారా అందజేసిన ఈ రుణ సహాయం మొత్తాన్ని తిరిగి 40 సంవత్సరాలలో చెల్లించవలసి ఉంటుంది. దానిపై మొదటి పది సంవత్సరాలకు ఒక శాతం తొమ్మిది తరువాత రెండు శాతం తొమ్మిదవ వడ్డీ చెల్లించాలి

భారత అమెరికాలమధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలపడుతున్నాయనడానికి ఇదో నిదర్శనమని ఈ సందర్భంలో ప్రసంగిస్తూ డాక్టర్ జాయిసి అన్నారు.

పాకిస్తాన్‌కు వడ్డీ లేకుండా బ్రిటన్ రుణ సహాయం

కాబుల్ మే 18 (యుఎన్ఐ పిటిఐ)

20 ఏళ్ళ వ్యవధిలో వడ్డీ లేకుండా తిరిగి చెల్లించే రుణం క్రింద పాకిస్తాన్‌కు బ్రిటన్ ఇవ్వజూపిన 40 లక్షల స్టెర్లింగ్ పౌండ్లకు సంబంధించిన ఒప్పందంపై నిన్న ఇక్కడ సంతకాలు జరిగాయి. పాకిస్తాన్ ఈ మొత్తం మేరకు బ్రిటన్ నుండి వివిధ రంగాల వస్తువులను అప్పుచుకొనడానికి వీలేర్పడుతుంది రుణం తీసుకొన్న ఏడేళ్ళ తర్వాత దానిని దఫాల వారీగా తిరిగి చెల్లించవలసి వుంటుంది. పాకిస్తాన్‌లో ప్రాజెక్టులను అభివృద్ధి పరిశీలనగా తోడ్పడానికై బ్రిటన్ మరో 40 లక్షల స్టెర్లింగ్ పౌండ్లను వడ్డీ లేకుండా దీర్ఘకాలిక రుణం యివ్వడానికి బ్రిటన్ సన్నద్ధత తెలిపింది ఈ రుణ ఒప్పందంపై తర్వాత సంతకాలు జరుగుతాయి.

అబ్దుల్లా అభిప్రాయాలలో ఎట్టిమార్పులేదని నందా ప్రకటన

న్యూఢిల్లీ, మే 18 (పిటిఐ)

ప్రస్తుతం తనకు, తెలిసినంతవరకు షేక్ అబ్దుల్లా అభిప్రాయాల్లో ఎట్టి మార్పు లేదని కేంద్ర హోం మంత్రి నందా నేడు రాజ్యసభలో ప్రకటించారు.

"పాకిస్తాన్‌కు వెళ్లిన కాశ్మీర్ వాసులు తిరిగి రాలేదు"

రాజ్యసభలో నందా ప్రకటన

న్యూఢిల్లీ, మే 18 (పిటిఐ)

భారత-పాక్ సమర్థన సమయంలో పాకిస్తాన్ ఆదేశంలోగల ప్రాంతానికి వెళ్లిన కాశ్మీర్ నివాసులు తెప్పుకోదగిన సంఖ్యలో తిరిగి రాలేదని హోంమంత్రి నందా నేడు రాజ్యసభలో ప్రకటించారు.

శ్రీ అటల్ బిహారీ వాజపేయి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన పైవిధంగా ప్రకటించారు.

చైనా అణ్వాస్త్ర పరీక్షపై బ్రిటిష్ ప్రధాని విమర్శ

లండన్, మే 18 (ఎ.యస్.పి)

చైనా అణ్వాస్త్రపరీక్ష సమస్త మానవాళి అభీష్టానికి విరుద్ధమైన చర్యఅని బ్రిటిష్ ప్రధాని విల్సన్ విమర్శించారు.

అణ్వస్త్రనిషేధ ఒప్పందంపై సంతకంచేయలేదు కాబట్టి చైనా ఈ ఒప్పందాన్ని ఉల్లంఘించవట్టు కాదని ఆయన అన్నారు.

లక్నోలో 144వ సెక్షన్ అమలు

లక్నో, మే 18 (పి.టి.ఐ)

లక్నో నగరంలో 144వ సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలు జారీచేసారు.

బహిరంగ స్థలాలలో ప్రభుత్వ కార్యాలయాలవద్దబడుగురుగానీ అంతకు మించిన సంఖ్యలోగాని ఒకచోట సమావేశం కావడాన్ని నిషేధించారు.

అగ్ని ప్రమాదాలలో ఇద్దరు మహిళల మృతి

హైదరాబాద్, మే 18 (పి.టి.ఐ)

విశాఖపట్నం జిల్లా పీరబాబాయణం గ్రామంలో గత బుధవారంనాడు అగ్ని ప్రమాదంవల్ల నాలుగువందల గుడిపేలు పరశురామ పేటి అయి వాయి. ఈ ప్రమాదంలో వృద్ధ మహిళ మరణించినదని నేడిక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన వార్తల బట్టి తెలుస్తున్నది.

కొల్లూరు జిల్లా మడమూరు గ్రామంలో గత మంగళవారంనాడు అగ్ని ప్రమాదంవల్ల ఒక మహిళ చనిపోయినట్టు వార్త అందినది.

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.E. Editor Gora Sastry.

ఇంక రెండు రోజులు మాత్రమే!
ప్రజోత్సవ అమ్మకం
1966 మే 16 వరకు
మా విభాగాలన్నిటిలో మామూలు ఖరీదులపై
6 నుంచి 10% వరకు డిస్కౌంటు
ఈ అవకాశాన్ని జారవిడువకండి
ది బాంబే స్వదేశీ
కోఆపరేటివ్ స్టోర్స్ కం. లిమిటెడ్
షోరూము నెం: 1) మహాత్మాగాంధీరోడ్. సికింద రాబాద్
2) 127 మహాత్మాగాంధీరోడ్. సికిందరాబాద్
ఫోన్ నెం: 72864, 73617
ఆదివారం కారణంగా రేపు అమ్మకం వుండదు

నేడే చూడండి! నేడే చూడండి!!

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ సమర్పించు
విజయవాహినీ స్టుడియోస్ వారి
నవరాత్రి
జ్ఞానపీఠ సుబ్బారావు మల్లెమాల రచనలు
జనంత్ హైదరాబాద్ రోజు 3 ఆటలు: రామా-వరంగల్
అలంకార్ సికిందరాబాద్ 2.30, 6.00, 9.30 పిక్చర్ ప్యాలెస్-విశాఖపట్నం

కెంప్‌వారి తామర మందు
చర్మ, చీడ వ్యాధులకు

కెంప్ అండ్ కం. లి.
బొంబాయి-28



మీరు పెట్టగల దరలకు అత్యుత్తమమైన వస్త్రాలు— అవే ట్విన్ టస్కర్! గట్టివి, ఎక్కువకాలం మన్నిక. కొత్తదనం పోకుండా అలాగే వుండగలవు. ఎన్ని ఉతుకులు పడినా మృదుత్వం వదలదు.

మదురై మిల్స్ కంపెనీ లిమిటెడ్, మదురై
సంగ్ ఏజెంట్లు ఏ. & యస్. హార్వే లిమిటెడ్
మదురైచేత హార్వే

హార్వే
ట్విన్ టస్కర్
పాప్లిన్ - ఫ్రిల్ - కాంబ్రిక్